ప్రజాశక్తి

సోమవారం 24 జులై 2023 8 పేజీలు



తిరుపతి

చిత్తూరు

పంట పొలాలపై గజదాడులు

- నేలమట్టమైన అరటితోట
- లక్షల్లో నష్టపోయిన రైతు

ప్రజాశక్తి- వికోట: లక్షలు ఖర్చు చేసి సాగుచేసిన పంటలపై గజరాజుల గుంపు దాడి చేయడంతో అపారనష్టాన్ని, రైతులకు కష్టాలను మిగల్చిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. బాధిత రైతుల కథనం మేరకు వివరాలు ఇన్నాయి. చిత్తూరు జిల్లా వికోట మండల పరిధిలోని అటవీ సరిహద్దు ప్రాంతమైన నాయకనేరి బీటు పరిధిలో ఏనుగుల గుంపు గత రెండు రోజులుగా కోత దశలోని అరటి తోటపై దాడిచేసి అపార నష్టాన్ని మిగిల్చాయి. 14 ఏనుగులు గుంపు తమిళనాడు ప్రాంతం నుంచి నాయకనేరి బీటులోకి ప్రవేశించాయి. ముదరందొడ్డి గ్రామపంచాయతీ మద్దిమాకులపల్లి గ్రామానికి చెందిన రైతు నాగభూషణ రెండు ఎకరాల్లో అరటితోట సాగు చేశారు. లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి సాగుచేసిన పంట కోతదశకు చేరిన అరటి తోటపై ఏనుగులు దాడి చేసి నేలమట్టం చేశాయి. దీంతో సుమారు 5 లక్షల రూపాయల నష్టం మిగిలిందని బాధిత రైతులు వాపోయారు. రెండు రోజులుగా ఒకే తోటపై ఏనుగులు దాడి చేస్తున్నప్పటికీ అటవీశాఖ అధికారులు పట్టించుకోకపోవడంపై రైతు తీవ్ర 2లో

ఏనుగులు ధ్వంసం చేసిన అరటి తోట

తిరుపతి రోడ్లకు స్వామి సేవకుల పేర్లు

ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి

నూతన రోడ్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కరుణాకర్ రెడ్డి, కమిషనర్

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: తిరుపతిలో ఏర్పడిన నూతన రహదారులకు, ఆధునీకరించిన రోడ్లకు వేంకటేశ్వరస్వామి వారికి సేవలందించిన మహానుభావుల పేర్లను పెట్టడం జరుగుతుందని తిరుపతి శాసనసభ్యులు భూమన కరుణాకర రెడ్డి అన్నారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో గ్రాండ్ వరల్డ్ రోడ్డుకు తిరుమల నంబి మార్గంగా నామకరణం చేసి నూతనంగా నిర్మించిన రహదారిని, అలాగే సంజయ్ గాంధీ కాలనీలో నిర్మించిన సిసి రోడ్డు, డ్రైన్లను ఆదివారం తిరుపతి ఎమ్మెల్యే భూమన, నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ 2లో

'దిశ 'యాప్ మాత్రమే కాదు..

అది ఒక సోర్స్, స్వీయ రక్షణ మహిళలకు ఆయుధంగా ఉపయోగపడుతుంది: డీఎస్పీ కాటమరాజు

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: దిశ ఎస్ఓఎస్ అనేది ఒక యాప్ మాత్రమే కాదని, అది ఒక సోర్స్, స్వీయ రక్షణ అని డీఎస్పీ కాటమరాజు తెలిపారు. ప్రజాశక్తితో ఆయన మాట్లాడుతూ దిశ యాప్ నారీమణులకు ఎల్లప్పుడూ తోడుగా, ఆయుధంగా ఉపయోగపడుతుందన్నారు. దిశ ఎస్ఓఎస్ కాల్స్ పట్ల నిరంతరం ఉత్తమ పనితీరును కనబరుస్తూ తిరుపతి ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు తిరుపతి జిల్లా పోలీసులు సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం.. మహిళల రక్షణే ధ్యేయంగా ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన దిశ యాప్, ఒక మహిళను పోలీసులు రక్షించుటకు 2లో

శ్రీనివాససేతు డెక్ స్లాబ్ పనుల పరిశీలన

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: తిరుపతి శ్రీనివాస సేతు ప్రాజెక్టులో రైల్వే వంతెనపై నిర్మిస్తున్న బ్రిడ్జ్ పనుల్లో భాగంగ డెక్ స్లాబ్ పనులను ఆదివారం మధ్యాహ్నం తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తిరుపతి ఆర్టీసీ బస్టాండ్ సమీపాన, రైల్వే ఓవర్ బ్రిడ్జిపై శ్రీనివాస సేతు 2లో

(మొదటి పేజీ తరువాయి)

తిరుపతి రోడ్లకు స్వామి సేవకుల పేర్లు

శిరీష, కమిషనర్ హరిత, డిప్యూటీ మేయర్లు భూమన అభినయరెడ్డి, ముద్ర నారాయణలు ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తిరుపతి మున్సిపల్ కౌన్సిల్ ఆధ్వర్యంలో నగరం అధునాతనమైన రహదారులతో అలరారుతున్నదని అన్నారు. తిరుపతి నగర అభివద్ధికి అధునాతన రహదారుల నిర్మాణానికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ మంచి రోడ్లను నిర్మించడమే కాకుండా, ఆ రోడ్లకి మంచి పేర్లను పెట్టడం జరుగుతున్నదన్నారు. తిరుమల స్వామివారికి అనన్య సేవలు అందించిన మహానుభావుల పేర్లు కాలగర్భంలో కలిసిపోకూడదనే ఆలోచనతో నిరంతరం ఆ మహానుభావుల నామాలు ధ్వనిస్తూ ఉండాలని, గతంలో కొన్ని రోడ్లకు వెంకటేశ్వర స్వామికి ఎంతో సేవ చేసిన పల్లవిరాణి సామవాయిపేరుతో ఒక రోడ్డును, అలాగే వెంకటేశ్వర స్వామికి తొలి మండపం నిర్మాణాన్ని చేపట్టినటువంటి తొండమాన్ చక్రవర్తి పేరుతో ఒక రోడ్డును నిర్మించడం జరిగిందన్నారు. నేడు గ్రౌండ్ వరల్డ్ రోడ్డుగా ఉన్నటువంటి ఈ రహదారికి రామానుజాచార్యుల మేనమామ, వెంకటేశ్వర స్వామి గుడిలో ఎనలేనటువంటి సేవలు చేసిన తిరుమల నంబి వారి పేరును పెట్టడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో 8వ డివిజన్ కార్పొరేటర్ తిరుపతి మునిరామిరెడ్డి, 50వ డివిజన్ కార్పొరేటర్ బొకం అనీల్ కుమార్, కార్పొరేటర్లు ఆధం రాధాకష్ణారెడ్డి, కేతం జానకి, రామస్వామి వెంకటేశ్వర్లు, నరసింహాచారి, హనుమంత నాయక్, టౌన్‌బ్యాంక్ ఛైర్మెన్ కేతం జయచంద్రరెడ్డి, ఎస్ఈ మోహన్, ఎంఈలు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, డీఈలు విజయ కుమార్‌రెడ్డి, సంజీవ్ కుమార్, కాంట్రాక్టర్ సుభగిరి, నాయకులు ఆధం సుధాకర్ రెడ్డి, పాముల రమేష్‌రెడ్డి, రఫి, గపూర్, శ్యామల పాల్గొన్నారు.

పంట పొలాలపై గజదాడులు

ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏనుగులు నియతి్రంచాలని సమాచారాన్ని ఇచ్చినా అటవీ శాఖ అధికారులు తీవ్ర అలసత్వం వహించారిన దీంతో తమకు నష్టం తప్పలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వం నుండి పరిహారం అందించాలని రైతు కోరారు.

శ్రీనివాససేతు డెక్ స్లాబ్ పనుల పరిశీలన

పిల్లర్లపై గెడ్డర్లు అమర్చే పనులను గత వారమే పూర్తి చేయడం జరిగిందని, గెడ్డెర్లపై డెక్ స్లాబ్ పనులు జరుగుతున్నాయని, డెక్ స్లాబ్ వేసిన అనంతరం దానిపై బిటి రోడ్డు వేయడం జరుగుతుందన్నారు. ఆర్వోబికి ఇరువైపులా ఉన్న స్పాన్స్ పై సెగ్మెంట్స్ కూడా ఒక వైపు పూర్తి అయ్యిందని, మరొక వైపు కూడా త్వరగా పూర్తిచేయాలని ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. ఈనెల చివరికంతా అన్ని పనులు పూర్తిచేసి, ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలన్నారు. పనులు ఎక్కడా ఆలస్యం కాకుండా జరిగేలా ఇంజనీరింగ్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, ఆఫ్కాన్ సంస్థ ప్రతినిధి రంగ స్వామి, ఇంజనీరింగ్ సిబ్బంది ఉన్నారు.

'ఉన్నతి' వడ్డీలేని ఆర్థిక సహాయం

స్వయం ఉపాధి పొందుతున్న మహిళలు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఒకప్పుడు నాటుసారా తయారు చేయడమే వారికి దినచర్య. దీంతో ఎప్పుడు ఎవ్వరు తమపై దాడిచేసి అరెస్ట్ చేస్తారో అన్న ఆందోళన, నాటుసారా తయారీ చేస్తూ పోలీసులకు పట్టుబడి పలువురు జైలు పాలయ్యారు. దీంతో బిక్కుబిక్కుమంటూ కాలం నెట్టుకొచ్చేవారు. మరోపక్క వీరిపట్ల సమాజం సైతం చిన్నచూపు చూసేది. సమాజంలో గౌరవప్రదంగా బతకాలన్న దానికి అనుగుణంగా ఉపాధి అవకాశాలున్నా వారి దరికి చేరక దుర్భర జీవితాలను గడుపుతూ వచ్చారు. సారా తయారీ, దాని వినియోగం కారణంగా చోటు చేసుకునే అనర్థాల గురించి ఆలోచించక ఇదే వ్యాపారాన్ని కొనసాగిస్తూ వచ్చారు. అయితే వీరిలో 'పరివర్తన' తీసుకొచ్చి సారా తయారీకి స్వస్తి పలికించి, మెరుగైన జీవన వనరులు కల్పించి సమాజంలో గౌరవప్రదంగా బతికే విధంగా తీర్చిదిద్దాలన్న ఆశయానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ప్రభుత్వం నాటుసారా నియంత్రణకు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ద్వారా చర్యలు చేపట్టింది. నాటుసారా తయారు చేసే వత్తిని వదిలి సాధారణ జీవితాన్ని గడిపేందుకు వారు సమాజంలో గౌరవంగా జీవించేందుకు అవసరమైన సహాయాన్ని ప్రభుత్వం జిల్లా గ్రామీణాభివద్ధి సంస్థ సహకారంతో ముందడుగు వేస్తోంది. దీంతో వారిలో పరివర్తన వచ్చి నాటుసారా తయారీకి స్వస్తి పలికి డిఆర్‌డిఏ కల్పించిన సదుపాయాలను అందిపుచ్చుకొని సమాజంలో గౌరవప్రదమైన జీవనానికి శ్రీకారం చుట్టారు. జిల్లా కార్వేటినగరం గ్రామపంచాయతీ పరిధిలోని దళితవాడలో పలువురికి నాటుసారా తయారుచేసి అక్రమంగా అమ్ముకుంటూ జీవనాన్ని సాగించేవారు. ఈ క్రమంలో ఇదే నియోజకవర్గానికి చెందిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఎక్సైజ్‌శాఖ మంత్రి కె.నారాయణస్వామి, చిత్తూరు జిల్లా గ్రామీణ అభివద్ధి సంస్థ ప్రాజెక్ట్‌డైరెక్టర్ తులసీలు పలుమార్లు ఆ గ్రామస్తులతో చర్చించి నాటుసారా తయారు చేయడం నేరమని, సారా వినియోగం వల్ల

తులసి, పీడీ జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ

జీవితాలు నాశనం కావడంతో పాటు పిల్లల భవిష్యత్తు అంధకారం అవుతుందన్న అక్షర సత్యాన్ని వారికి వివరించి వారిలో చైతన్యం తీసుకొచ్చామని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పీడీ తులసీ తెలిపారు. కార్వేటినగరం హరిజన వాడకు సంబంధించి 42 కుటుంబాలకు నాటుసారా వత్తి నుండి బయటపడి అభివద్ధి చెందేందుకు ఉన్నతి పథకం కింద ఒక్కొక్క కుటుంబానికి రూ.50వేలు చొప్పున వడ్డీలేని రుణాలను పొంది చిన్నచిన్న వ్యాపారాలు నిర్వహించుకుంటు ఒత్తిడి లేని జీవితాన్ని గడుపుతున్నట్లు తెలిపారు.

ప్రజాశక్తి: జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ లక్ష్యం ఏమిటి..?

డిఆర్‌డిఏ పిడి: గ్రామీణ ప్రాంతాల్లో నివాసం ఉంటున్న మహిళలకు ఆర్థిక చేయూతను అందించి స్వయం ఉపాధితో ఎదిగేలా చేయడమే డిఆర్‌డిఏ లక్ష్యం. ఇందు కోసం స్వయం సహాయ సంఘాలను ఏర్పాటు చేయడం బ్యాంకుల నుండీ రుణాలు ఇప్పించడం, స్వయం ఉపాధి

ఇంటర్వ్యూ

కోసం శిక్షణ ఇవ్వడం జరుగుతోంది.

ప్రజాశక్తి: స్వయం సహాయ సంఘాల్లో ఆర్థిక అవినీతి ఆరోపనులు వస్తున్నాయి?

డిఆర్‌డిఏ పిడి: స్వయం సహాయ సంఘాల్లో ఆర్థిక అవినీతిని అరికట్టేందుకు అనేక చర్యలు తీసుకోవడం జరుగుతోంది. సమాఖ్యల ద్వారా ఇచ్చే రుణాలు బ్యాంకు ఖాతాల ద్వారా అందిస్తున్నాం. స్వయం సహాయ సంఘాల బ్యాంకు రుణాలు వ్యక్తిగత ఖాతాల్లో మాత్రమే జమ చేయాలని బ్యాంకర్లకు ఆదేశాలు జారీచేశాం. స్వయం సహాయక సంఘాల ఆడిట్ నిర్వహించడం జరుగుతోంది. ప్రతి పైసా బ్యాంకుల్లో జమ చేసిన తరువాత స్వయం సహాయ సంఘాల లీడర్లు సంఘాల్లో సభ్యుల తీర్మానం మేరకు డ్రా చేసేలా ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

ప్రజాశక్తి : జగనన్న మార్ట్ పరిస్థితి ఏమిటి?

డిఆర్‌డిఏ పిడి: తవణంపల్లి, పెనుమూరు మండలాల్లో చేయూత మహిళా మార్ట్‌లు ఏర్పాటు చేశాం. తవణంపల్లి మార్ట్ ఈఏడాది ఫిబ్రవరి 28వ తేదీ ప్రారంభించాం. సగటున రోజుకు రూ.1,31,661లు అమ్మకాలు జరిగాయి. పెనుమూరులో రోజుకు రూ.1,01,102లు అమ్మకం జరుగుతోంది. ఈ ఏడాది జనవరి నుంచి మహిళా మార్ట్‌లో స్వయం సహాయసంఘాల సభ్యులు పండించే చిరుధాన్యాల అమ్మకాలు చేపట్టడం జరుగుతోంది.

ప్రజాశక్తి: ప్రత్యామ్నాయ జీవనోపాధులు ద్వారా ఎంతమందికి ఉపాధి కల్పించారు?

డిఆర్‌డిఏ పిడి: జిల్లా సారాయి తయారుచేసే వారిని సారా తయారీ మాన్పించి డిఆర్‌డిఏ ద్వారా ప్రత్యామ్నాయ జీవనోపాధి కల్పించేందుకు ఉన్నతి పథకం ద్వారా వడ్డీలేని రుణాలు అందించాం. డిఆర్‌డిఏ ద్వారా గతేడాది నవంబర్ నాటికి జిల్లాలోని 17మండలాల్లో 323 మందిని గుర్తించడం జరిగింది. ఇలా గుర్తించిన వారిలో 280 మంది స్వయం సహాయక సంఘాల కుటుంబాలు ఉన్నట్లు గుర్తించాం. వారిలో ఇప్పటి వరకు 128మందికి ప్రత్యామ్నాయ జీనోపాధి క్రింద రూ.68.45లక్షలు మంజూరు చేయడం జరిగింది.

'దిశ 'యాప్ మాత్రమే కాదు..

(మొదటి పేజీ తరువాయి)

ఒక ఆయుధంగా ఉపయోగపడింది, ఆపదలో రక్షించి తద్వారా ఆమె కుటుంబానికి ఒక మంచి జీవితాన్ని ఇచ్చి దిశ యాప్ దోహద పడిందన్నారు. దిశ కాల్స్ వచ్చిన వెంటనే విధి నిర్వహణలో ఉన్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని, తక్షణమే బాధితులను కాపాడి వారికి అండగా నిలబడాలని ఇప్పటికే తిరుపతి జిల్లా వ్యాప్తంగా పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఎస్‌పి ఆదేశాలు ఇచ్చారని గుర్తు చేశారు. అందులో భాగంగా సకాలంలో ఘటనాస్థలానికి చేరుకోవడానికి అత్యాధునిక సదుపాయాలు గల వాహనాలను సమకూర్చి రక్షక్, బ్లూకోల్ట్స్, హైవే మొబైల్స్‌ను కూడా సాధారణ విధులతో పాటు అదనంగా దిశ కాల్స్‌కి అత్యంత ప్రాముఖ్యత ఇవ్వాలని ఖచ్చితంగా ఆదేశాలు ఇచ్చారు. వారి ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ యంత్రాంగం తూచా తప్పకుండా పాటిస్తూ కాల్స్ వచ్చిన 1 నుండి 3 నిమిషాల వ్యవధిలోనే ఘటనా స్థలానికి చేరుకొని సేవలను అత్యున్నత స్థాయిలో చేస్తున్నారు. ఈనెల 20వ తేదీ తిరుపతి జిల్లా, సూళ్లూరుపేటలో ఓ శుభకార్యానికి వెళ్లిన బాధిత మహిళ తిరిగి ఇంటికి వెళ్లేందుకు, ఆటో నాశ్రయించింది. ఒంటరి మహిళతో వెళుతున్న ఆటోడ్రైవర్ ఆమె పట్ల అసభ్యంగా ప్రవర్తించడంతో ఆమె తనను తాను కాపాడుకునేందుకు వేగంగా వెళుతున్న ఆటో నుంచి దూకేసిందన్నారు. గాయాలు పాలైన ఆమె దిశ యాపకు ఫిర్యాదు చేయడంతో సకాలంలో పోలీసులు ఆమెను రక్షించి ఆసుపత్రులకు తరలించి చికిత్స అందజేశారని గుర్తు చేశారు. మహిళలు ఈ దిశ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమయం, సందర్భం ఏదైనా పోలీసుల చూపు ఒక్కటే.. ప్రజలకు మెరుగైన సేవలు అందించడం. అందులో మహిళల సమస్యలు అయితే ఇక తిరుగుండదు.. పోలీస్ స్టేషన్‌ల పరిధులకు అతీతంగా జిల్లా పోలీసులు జిల్లా ఎస్పీ పి.పరమేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో పనిచేస్తున్నారు. ఈజాడలోనే సూళ్ళూరుపేటలో జరిగిన ఘటనే సాక్ష్యం. నిమిష వ్యవధిలోనే ఘటనా స్థలానికి చేరుకొని తక్షణ సహాయం చేసిన పోలీసులకు బాధిత మహిళతో పాటు సూళ్లూరుపేట ప్రజలు కతజ్ఞతలు తెలిపారు. ఈ దిశా యాప్ ఒక నమ్మకం.. రక్షణ.. కవచం మహిళలకు ఏ సమస్య వచ్చినా వెంటనే దిశ యాప్ ద్వారా సమాచారం తెలియపరచి, వారి సమస్యలను పరిష్కరించకోవచ్చు. మహిళల కోసమే దిశ మహిళా పోలీసులతో సేవలను అందిస్తూ ఉంది. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచడమే కాక బాధిత మహిళలు కోరుకున్న చోటకే వచ్చి సమస్యలను పరిష్కరిస్తారు. భాదిత మహిళలు సంకోచించకుండా అధైర్యపడకుండా ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.

నేడు మణిపూర్ ఘటనపై రౌండ్ టేబుల్ సమావేశం

ప్రజాశక్తి- తిరుపతి టౌన్

మణిపూర్ ఘటనను ఖండిస్తూ కవులు, రచయితలు మేధావులతో కలిసి సోమవారం తిరుపతిలోని వేమన విజ్ఞాన కేంద్రం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు తిరుపతి సాహితీ స్రవంతి అధ్యక్షులు ఓ వెంకటరమణ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దేశంలో మతోన్మాదశక్తులు పెట్రేగి మారణకాండ సష్టిస్తున్న సంగతి తెలిసిందే అని, మణిపూర్ అగ్నిగుండంగా మారిందని, దేశంలో మహిళలకు రక్షణలేదని అన్నారు. మతోన్మాదులు అత్యాచారాలు హత్యలు చేస్తున్నా పాలకులు చర్యలు తీసుకోకపోగా అగ్నికి ఆజ్యం పోస్తున్నారని విమర్శించారు. మణిపూర్‌లో ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించి హత్యలు చేసినా మన్ కీ బాత్ ప్రధాని నోరు మెదపడం లేదని, దేశం ప్రమాదంలో పడిన సందర్భంలో కవులు, మేధావులు, ప్రజాస్వామిక వాదులు నిరసన వ్యక్తం చేయాల్సి ఉందని, ఈ రౌండ్ టేబుల్ కార్యక్రమంలో విద్యార్థులు, యువకులు, మహిళలు, మేధావులు కూడా పాల్గొనాలని తెలిపారు.

సిఐటియు నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - గూడూరుటౌన్: పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో ఆదివారం సిఐటియు పట్టణ మహాసభను నిర్వహించారు. ఈ సభకు మున్సిపల్, ఆటో, బిల్డింగ్, ఆర్టీసీ, అంగన్వాడీ, విఆర్ఏ, హమాలీ, ఆశా, ఎల్ఐసి, పోస్టల్, బిఎస్ఎన్ఎల్, హాకర్స్, మెప్మా సంఘాలు హాజరయ్యాయని తెలిపారు. సమావేశానికి బి.గోపినాథ్ అధ్యక్షత వహించగా, సిఐటియు జిల్లా అధ్యక్షులు జి. బాలసుబ్రమణ్యం, జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య, పట్టణ నాయకులు జోగి శివకుమార్ ముఖ్యఅతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జి. బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ కార్మిక ఉద్యోగుల సమస్యలను వివరిస్తూ వారి సమస్యల పరిష్కారానికి సిఐటియు గూడూరు పట్టణ కమిటీ ఐక్యతతో పోరాటలు జరిపి పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు కార్మికులు, ఉద్యోగుల పట్ల, చిన్న చూపు చూస్తున్నాయని, సమస్యల పరిష్కారానికి

పూనుకోవడం లేదని, సమస్యలు పరిష్కరించకపోతే పోరాటాలే మార్గమని ఆయన తెలియజేశారు. అనంతరం ఈ మహాసభలో నూతన కార్యదర్శి వర్గం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గూడూరు పట్టణ సిఐటియు అధ్యక్షులుగా బి.వి.రమణయ్య, ప్రధాన కార్యదర్శిగా ఎస్.సురేష్, కోశాధికారిగా బి.గోపీనాథ్‌ను ఎన్నుకున్నారు. అలాగే ఉపాధ్యక్షులుగా ఎస్.రామయ్య, పుట్టా శంకరయ్య, గుర్రం రమణయ్య, కె.ఉష, కార్యదర్శులుగా బి.మల్లికార్జున బిఎస్.ప్రభావతి, ఆర్.శ్రీనివాసులను ఎన్నుకోవడం జరిగిందన్నారు. గూడూరు పట్టణంలో ఉన్న అన్ని సిఐటియు అనుబంధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులను కమిటీసభ్యులుగా ఉంటారని తెలిపారు. కెవిపిఎస్ నాయకులు అడపాల ప్రసాద్, భవన కార్మిక సంఘం నాయకులు శంకరాచారి, సుబ్బయ్య, పామంజి మణి, ఎస్.ముత్యాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట

తాగునీటి బోరును ప్రారంభిస్తున్న జడ్పీ ఛైర్మన్

ప్రజాశక్తి-వి.కోట: ప్రజల అవసరాలు తీర్చి వారికి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని చిత్తూరు జడ్పీ ఛైర్మన్ శ్రీనివాసులు తెలిపారు. ఆదివారం మండల పరిధి లోని కె.నక్కనపల్లి గ్రామంలోని తాగునీటి సమస్యను తెలుసుకొని తక్షణమే ఆయన స్పందించి జిల్లా పరిషత్ నిధులతో బోరు వేయించి అందుకు కావలసిన మోటర్‌ను మంజూరు చేయించి ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ చలపతి, ఎంపీటీసీ ఆనంద్, వైస్ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, స్థానిక నేతలు చంగప్ప గౌడు, మోహన్, టిఎన్ గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. వివరాలు.. మండలంలోని ఎట్టేరి గ్రామం సమీపంలోని తొమ్మిదో మైలు వద్ద శనివారం రాత్రి గంగాధర నెల్లూరు నుండి పుత్తూరు వైపుగా వెళ్తున్న లారీ వర్షం పడుతుండటంతో రోడ్డు పక్కన పార్కింగ్ చేశారు. బంగారుపాళ్యం మండలం తంబుగానిపల్లి గ్రామానికి చెందిన ప్రవీణ్ కుమార్ (32) ద్విచక్రవాహనంపై వేగంగా వచ్చి ప్రమాదవశాత్తు లారీ వెనుక వైపు ఢీకొట్టాడు. దీంతో ద్విచక్ర వాహనదారుడు అక్కడికక్కడే మతి చెందాడు. సమాచారం తెలుసుకున్న ఎస్సై రామాంజనేయులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

పథకాల అమలులో సీఎం జగన్ ఆదర్శం

డిప్యూటీ సీఎంకు స్వాగతం పలుకుతున్న వైసీపీ నేత బాబురెడ్డి

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక లబ్ధిదారులకు సంక్షేమ పథకాల నగదును డీబీటీ ద్వారా బ్యాంక్ ఖాతాలకు జమ చేయడంతో దేశంలోనే సీఎం జగన్ ఆదర్శంగా నిలిచారని డిప్యూటీ సీఎం నారాయణస్వామి అన్నారు. ఆదివారం మండలంలోని వేల్కూరు పంచాయతీలో మాజీ సిడిసిఎంఎస్ అధ్యక్షులు వేల్కూరు బాబు రెడ్డి, సర్పంచ్ లలితమ్మ, వైసీపీ యువనేత ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. పిబి అగ్రహారంలో అసంపూర్తిగా నిలిచిపోయిన అంగన్‌వాడీ సెంటర్ భవ నం, పెండింగ్‌లో ఉన్న సిమెంట్ రోడ్ల నిర్మాణానికి నిధుల మంజూరు కు కృషి చేస్తానని డిప్యూటీ సీఎం తెలిపారు. వేల్కూర్ రోడ్డు పక్కన దళి తవాడలో మురుగు నీటి కాల్వలు లేక నానా అవస్థలు పడుతున్నా మని, ఇంటి పట్టాలు కేటాయించిన స్థలాలపై తమకు ఇంకా న్యాయం జరగలేదని డిప్యూటీ సీఎంకు పలువురు ఇందిరానగర్ కాలనీలోని దళితవాడ ప్రజలు ఫిర్యాదు చేశారు. ఈ విషయంగా తహశీల్దార్ ఇన్బనాధన్ మాట్లాడుతూ వేల్కూరు మిట్ట వద్ద ఎంపిక చేసిన స్థలంపై కోర్టు కేసు ఉన్నందున తామేమీ చేయలేమని, వీరికి ఇంటి పట్టాలు కావాలంటే పి.బి.అగ్రహారం వద్ద ఇప్పించగలమని డిప్యూటీ సీఎంకు వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆర్టీసీ వైస్ ఛైర్మన్ విజయానంద రెడ్డి, ఎంపీపీ అనిత, జడ్పిటీసి లక్ష్మి ప్రియ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

బంగారుపాళ్యం: ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: మండల కేంద్రంలో ఫ్రెండ్స్ మెడికల్స్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చిందని ఫ్రెండ్స్ మెడికల్స్ యాజమాన్యం సహుల్ అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ వైద్య శిబిరంలో 93 మంది పాల్గొని మధుమేహం, నరాల బలహీనత, థైరాయిడ్ పరీక్షలు చేసుకున్నవారికి సహన హెల్త్ క్లినిక్ వైద్యులు భావన పరీక్షలు చేసి తగిన మందులను ఉచితంగా అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు పాల్గొన్నారు.

పాలసముద్రం: వైదేహి హాస్పిటల్ వైద్య బందం ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య శిబిరానికి వచ్చిన ప్రజలకు పలు రకాల పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా వైదేహి హాస్పిటల్‌లో ఉచిత వైద్య పరీక్షలు చేస్తామని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వారు అన్నారు. కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ తులసి యాదవ్, జడ్పిటిసి అన్బలగన్, గురు ప్రసాద్, సర్పంచులు, నాయకులు, వైదేహి హాస్పిటల్ వైద్య నిపుణులు తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల పరిశీలన ప్రతిఒక్కరూ చేసుకోవాలి

వివరాలు తెలుసుకుంటున్న బిఎల్ఓ నవీన్

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: ఓటర్ల పరిశీలన ప్రతి ఒక్కరూ చేసుకోవాలని బిఎల్ఓ నవీన్ అన్నారు. ఆదివారం మండలంలోని తుంబపల్యం గ్రామంలో ఓటర్ల పరిశీలన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడపగడపకు పరిశీలన నిమిత్తం బిఎల్ఓలు వస్తారని వారికి తగిన సమాచారాన్ని ఇచ్చి ఓటర్లను పరిశీలించుకోవాలన్నారు. కార్యక్రమంలో చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, ఉప సర్పంచ్ చిరంజీవి, మండల తెలుగు రైతు విభాగం ఉపాధ్యక్షులు గోవింద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

భక్తుల సందడి

ప్రజాశక్తి-నగరి: నేత్రదేవత దేశమ్మ ఆలయంలో ఆదివారం భక్తుల సందడి నెలకొంది. అమ్మవారికి ఆడి నెల పూజలు ప్రత్యేకం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో విచ్చేసిన భక్తులు ఆలయం వద్ద పొంగళ్లు అమ్మవారికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ కమిటీ ఛైర్మన్ వేణుబాబు, ఈవో మునికష్ణయ్య, ధర్మకర్తలు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

IN THE COURT JUNIOR CIVIL JUDGE NAGARI
I.A.NO.206/2021
O.S.NO.78/2021

BETWEEN:
K.SELVARAJ,
S/o Late K. Kanneppa mudlai,
Residing D.No. 14-10`310,
M.D.O. Office Street,
Nagari Town & Municipality,
Chittoor Dist. A.P, ...Petitioner/Plaintiff
AND:-
N. KRISHNAIAH,
S/O Subramanyam,
Residing at Athimambakam Village, Nindra Mandal, Chittoor Dist, A.P
......Respondent/Defendant

Notice to Respondent / Defendant

Please take notice that the above suit is filed by the Plaintiff Against you for recovery of suit Amount and the said suit posted for Your Appearance before this Hon'ble Court on 04-08-2023 at 10.30 A.M Either in person or through counsel in the event of your failure to appear as afore said date the matter will be decided as Ex-parte.

The above Matter is posted to 04-08-2023
" By order of court"
P. CHIRANJEEVULU, B.A, B.L,
Advocate for Petitioner /Plaintiff, Nagari.

SRI PADMAVATI MAHILA VISVAVIDYALAYAM, TIRUPATI.
(Women's University)

Roc. No. 14/SPMVV/E.S/A2/2023-24 Date. 21.07.2023

e - Procurement Short Tender Notice

Short tenders are invited for two civil works in Sri Padmavati Mahila Visvavidyalayam Tirupati.

Bid document down loading start date	**:24-07-2023 at 3.00 PM**
Bid document down loading end date	**:31-07-2023 at 3.30 PM**
Last date & time for receipt of bids	**:31-07-2023 up to 4.00 PM**
Price bid (Financial bid) opening date	**:31-07-2023 at 5.00 PM**

Further details can be seen at Ap E-procurement plotform in and University website www.spmvv.ac.in.

REGISTRAR

మణిపూర్ ఘటన దోషులను శిక్షించాలి

ధర్నా చేస్తున్న కెవిపిఎస్ నాయకులు

ప్రజాశక్తి-పలమనేరు: మణిపూర్ రాష్ట్రంలో పెట్రేగిపోతున్న దమనకాండను అణచడంలో కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని, కుల ఉన్మాదంతో వెర్రెక్కి పోయిన ఆధిపత్య వర్గాల దాడులకు అంతులేకుండా పోతోందని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి అన్నూరి ఈశ్వర్ విమర్శించారు. ఆదివారం కెవిపిఎస్ నాయకులు పాకాల సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ముందు మణిపూర్‌లో మహిళలను నగ్నంగా తిప్పిన మానవ మగాలను, ఒంగోలులో గిరిజనుడిపై మూత్రం పోసిన మూర్ఖులను అరెస్ట్ చేయాలని కోరుతూ ధర్నా నిర్వహించారు. అనంతరం కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి అన్నూరి ఈశ్వర్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గిరిధర్ గుప్తా మాట్లాడుతూ దేశంలో అరాచకత్వం రాజ్యమేలుతున్నా మోడీ, అమిత్ షా లు నీరో చక్రవర్తిని మించి నిద్ర నటిస్తున్నారన్నారు. మణిపూర్ రాష్ట్రంలో ముగ్గురు మహిళలను నగ్నంగా ఊరేగించి, ఆపై మానవ మగాల్లా పైబడి అత్యాచారం చేశారన్నారు. అడ్డుకోబోయిన ఓ మహిళ తండ్రి, తమ్ముణ్ని చంపేశారన్నారు. మధ్యప్రదేశ్ ఘటన మరువక ముందే రాష్ట్రంలోని ఒంగోలు పట్టణ కేంద్రంలో గిరిజనుడి ముఖంపై మూత్రం పోసిన మూర్ఖులను ఫిర్యాదు చేసినా అరెస్టు చేయకుండా, సోషల్ మీడియాలో వైరల్ అయిన తర్వాత ఇప్పుడు వెతికే ప్రయత్నం చేస్తున్నారన్నారు. మహిళలు, గిరిజనులపైన జరుగుతున్న అఘాయిత్యాలలో దోషులను వెంటనే అరెస్టు చేసి, ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా విచారణ జరిపించి తక్షణమే శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలన్నారు. లేని పక్షంలో కలిసి వచ్చే వారందరిని కలుపుకొని రాష్ట్రవ్యాప్త ఉద్యమాన్ని చేపడతామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు పాదం సుబ్రహ్మణ్యం, నరసింహులు, పాకాల సుబ్రహ్మణ్యం, లక్ష్మయ్య, సిఐటియు నాయకులు సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు వాహనాల వేలం

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్సైజ్ కేసులో సీజ్ చేసిన బొలెరో, ఓమ్ని కార్లు, మోటార్ సైకిల్‌లకు సోమవారం గంగవరం పోలీస్ స్టేషన్‌లో వేలం నిర్వహించనున్నట్లు స్థానిక ఎస్సై వెంకట నరసింహులు ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎవరైనా వేలంలో పాల్గొనదలచిన వారు ముందుగా నమోదు చేసుకోవాలని చెప్పారు.

IN THE COURT OF THE PRL. JUNIOR CIVIL JUDGE OF CHITTOOR
O.E.P.No. 33 of 2018
O.S.No. 526 OF 2010

Between:
T. Venkatapathi Naidu ...D.Hr.
And
B.Dhanaraju Chetty ...J.Dr
To
B.Dhanraj Chetty, S/o Munaswamy Chetty
Petapalli Village, Kammaguttapalli Post,
Puthalpattu Mandal, Chittoor Dt

AUCTION NOTICE

Please take notice that the schedule mentioned property will be aunctioned before the Principal Junior Civil Judges court, Chittoor on **03-08-2023 at 10.30 A.M**, any body can participate in the auctions and bid the same

SCHEDULE

Chittoor Dt, Chittoor Rural Sub-District, Palakuru Revenue Village account-Kammaguttapalli Panchayat

1.Survey No.1008/4A Dry Extent Ac.0-49 cents situated within the following boundaries. East- Land of N.Doraswamy Chetty, West: Land of N.Markonda Chetty, South- Land of Venkadri Naidu, North- Land of Subramanyam Chetty.
F.A. Value 3,61,500/- D.Hr.Value Rs.13,000/-

2.Survey No.1008/5B, Dry Extent Ac.0-47 cents situated within the following boundaries. East- Land of Sadasiva Chetty & Kukkala Ravi, West -Common Well and land of Sadasiva Chetty, South- Land of Doraswamy Chetty, North-Land of Geddam Chennappa Naidu,
F.A. Value 3,52,500/- D.Hr.Value Rs.13,000/-

3.Survey No.1009/6, Dry Extent Ac.0-17 cents situated within the following boundaries. East- Land of J.Drs, West- Well, South- Land of Venkadri Naidu, North-Land of Subramanyam Chetty,
F.A. Value 1,27,5000/- D.Hr Value Rs.7,000/-

4.Survey No.1009/5 & 3 B, Dry Extent Ac.0-37 cents situated within the following boundaries. East- Land of N.Dhanaraja Chetty, West- Land of Sadasiva Chetty, South- Land of Morkonda Chetty, North- Land of Jagadish
F.A.Value 2,77,500/- D.Hr Value Rs.10,000/-

5.Survey No.1002/3 Dry Extent Ac.0-54 cents situated within the following boundaries. East- Road, West- Land of Madhusudhana Naidu, South-Land of Sadasiva Chetty, North- Land of Rajendra Naidu
F.A.Value 4,05,000/- D.Hr Value Rs.15,000/-

Sd/- G.VENKATAPATHI NAIDU
Advocate for D.Hr

పాత కేసులు వెంటనే పరిష్కరించాలి

జిల్లా ప్రధాన న్యాయమూర్తి భీమారావు

మాట్లాడుతున్న జిల్లా జడ్జి భీమారావు

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: ఉమ్మడి చిత్తూరు జిల్లా లోని వివిధ కోర్టులలో పెండింగ్‌లో ఉన్న పాత కేసులను తొరగతిన పూర్తి చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఇ. భీమరావు పేర్కొన్నారు. ఆదివారం ఉదయం స్థానిక జెడ్పీ సమావేశం హాల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి అధ్యక్షతన జిల్లా జ్యూడికల్ అధికారులతో నిర్వహించిన కాన్ఫరెన్స్‌లో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో వివిధ కోర్టులలో పెండింగ్‌లో ఉన్న పాత కేసుల పరిష్కారించుటకు తీసుకోవల్సిన అంశాలకు సంబంధించి ప్రిన్సిపల్ జిల్లా అండ్ సెషన్స్ జడ్జిలు, అదనపు జిల్లా సెషన్స్ జడ్జీలు, సీనియర్ సివిల్ జడ్జీలు, జూనియర్ సివిల్ జడ్జిలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లా లోని వివిధ కోర్టులలో పెండింగ్‌లో ఉన్న పాత కేసులను తొరగతిన పూర్తి చేయడానికి సంబంధిత న్యాయమూర్తులు, న్యాయవాదులు చర్యలు తీసుకోవాలని సూచించారు. కోర్టులలో ఉన్న వివిధరకాల పాత కేసులకు సంబంధించి కోర్టుల వారీగా సీనియర్, జూనియర్ సివిల్ జడ్జీలతో సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్‌జడ్జి డాక్టర్ ఐ.కరుణకుమార్, చిత్తూరు, తిరుపతి, శ్రీకాళహస్తి, నగరి, పుత్తూరు, పీలేరు, పలమనేరు, పుంగనూరు, మదనపల్లి కోర్టుల ప్రిన్సిపల్ జిల్లా అండ్ సెషన్స్ జడ్జిలు, అదనపు జిల్లా సెషన్స్ జడ్జీలు, సీనియర్ సివిల్ జడ్జీలు, జూనియర్ సివిల్ జడ్జీలు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అన్నదమ్ముల మధ్య చిచ్చు

మాట్లాడుతున్న బంగారుపాళ్యం జడ్పీటీసీ సోమశేఖర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఎస్సీలను పావులుగా వాడుకొని అన్నదమ్ములాంటి ఎస్సీల మధ్య చిచ్చుపెడుతున్నదని టీడీపీ బంగారుపాల్యం మండలం నలగాంపల్లె అగ్రకుల నాయకులని బంగారుపాళ్యం మండలం జడ్పీటీసీ సభ్యులు సోమశేఖర్ ధ్వజమెత్తారు. చిత్తూరు ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన టీడీపీ వైఖరిని తీవ్రంగా ఎండగట్టారు. ఈసందర్భంగా సోమశేఖర్ మాట్లాడుతూ మండలంలోని నలగాంపల్లె ఎస్సీల మధ్య టిడిపి నాయకులు వైషమ్యాలను రగిలించి వేడుక చూస్తున్నారని ఆరోపించారు. 40 ఏళ్లుగా ఎస్సీలు ఆ గ్రామంలో స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకున్న దాఖలాలు లేవన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్. బాబు నాయకత్వంలో సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికల్లో ప్రజలు ఓటుహక్కుని వినియోగించుకున్నారని పేర్కొన్నారు. దీంతో కక్ష పెంచుకున్న టీడీపీ అగ్రకుల నాయకులు ఎస్సీలపై దాడులకు పాల్పడుతున్నారని చెప్పారు. గ్రామంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహం గత ఏడు సంవత్సరాలుగా ఆవిష్కరణకు నోచుకోలేదని, ఇందుకు కారణం గ్రామంలోని టీడీపీ అగ్రకుల నాయకులని మండిపడ్డారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎమ్మెల్యే ఎంఎస్ బాబుల సమక్షంలో పార్టీలో చేరిన ప్రభునాయుడు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారని తెలిపారు. వైయస్సార్సీపీ ప్రభుత్వంలోనే తమకు స్వేచ్ఛ లభించిందన్నారు. టిడిపి దొంగ ఓట్లను తొలగించడంతో జీర్ణించుకోలేకుండా దళితుల మధ్య గొడవలు సృష్టిస్తున్నారని వెల్లడించారు. గ్రామంలోని విజయ్, రమణపై టిడిపి నాయకులు దాడులు చేయడంతో వారిపై ఎస్సి, ఎస్టీ కేసులు నమోదైంది. దీనిని జీర్ణించుకోలేని టిడిపి నాయకులు దళితులకు మధ్య విద్వేషాలు సష్టించి గొడవలు పెడుతున్నారని పేర్కొన్నారు. వారి నుండి తమకు ప్రాణహాని ఉందని దాడిలో గాయపడ్డ బాధితులు టిడిపి నాయకులు నుంచి ప్రాణహాని ఉందని తమకు న్యాయం చేయాలని కోరారు.

ఘనంగా ముందస్తు జన్మదిన వేడుకలు



విజయానంద రెడ్డిని ఆపిల్ పండ్లమాలతో సత్కరిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-ఎస్ఆర్ పురం: రాష్ట్ర ఆర్టీసీ వైస్ ఛైర్మన్ విజయానంద రెడ్డి ముందస్తు జన్మదిన వేడుకలు మండలంలోని 49కొత్త పల్లిమిట్ట, కటిక పల్లి, పిల్లి గుండ్లపల్లి ఎస్సీ కాలనీ, డీకే మర్రిపల్లి గ్రామాలలో సర్పంచులు డిల్లయ్య, మార్కొండయ్య ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 49 కొత్తపల్లి మిట్ట ప్రధాన కూడలిలో జననేత ఏపీఎస్ఆర్టీసీ వైస్ ఛైర్మన్ విజయానంద రెడ్డిని ప్రత్యేకంగా రూపొందించిన ఆపిల్ పండ్లమాలతో సత్కరించారు. అనంతరం అక్కడ ఏర్పాటుచేసిన భారీ కేకులు కట్ చేశారు. అలాగే క్రీడలలో గెలుపొందిన జట్లకు బహుమతులు, మహిళలు, వితంతువుల వద్దులు, వికలాంగులకు చీరలు, విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులు, బోధన సామాగ్రి అందించారు. అనంతరం విజయానంద రెడ్డి అభిమానులు ఘనంగా అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో డిసిసిబి బ్యాంక్ డైరెక్టర్ బాలసుబ్రమణ్యం రెడ్డి, విష్ణు పవన్, విఎన్ఆర్ డ్రైవర్ స్నైలా, మాజీ సర్పంచ్ మనీ, వరుణ్ ధనలక్ష్మి, పిల్లిగుండ్లపల్లి మాధవయ్య, యుగంధర్, విజయ్ బాబు, గుణశేఖర్ నాయుడు, కానిక రాజు, కోటిరెడ్డి బాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభోత్సవానికి సిద్ధంగా పీహెచ్‌సీ

ప్రారంభానికి సిద్ధంగా ఉన్న నూతన పీహెచ్‌సీ

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం 1955 సం.లో నిర్మించిన భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో పరిశీలించిన స్థానిక వైసీపీ రాష్ట్ర కార్యదర్శి మొగసాల కృష్ణమూర్తి, ఎంపీపీ ఎం.రెడ్డప్ప ఉన్నతాధికారులకు తెలియపరచి నూతన భవనం నిర్మించేలా చర్యలు చేపట్టారు. ఈ తరుణంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి స్పందించడంతో బైరెడ్డిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనానికి రూ.1.51 కోట్ల అంచనాతో 2020వ సంవత్సరం అక్టోబర్ 23వ తేదీన నూతన భవన నిర్మాణానికి పలమనేరు నియోజకవర్గ శాసనసభ్యులు ఎన్.వెంకటే గౌడ శంకుస్థాపన చేశారు. డిసిసిబి ఛైర్పర్సన్ రెడ్డమ్మ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనం నిర్మించారు. ఈనెల 26వ తేదీ వైసీపీ రాష్ట్ర కార్యదర్శి బైరెడ్డిపల్లి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో అటవీ, విద్యుత్, భూగర్భ వనరుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. దీంతో మండలంలోని ప్రజలు ఇకనైనా మెరుగైన ఆరోగ్య సేవలు అందుతాయని సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

చిత్తూరు అభివృద్ధికి విస్తృత ప్రణాళికలు

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆరణి

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: చిత్తూరు అభివృద్ధికి అన్నివర్గాల సహకారంతో ముందుకు వెళ్తామని చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. ఆదివారం చిత్తూరు స్మార్ట్ సిటీ డెవలప్మెంట్ సొసైటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నగర అభివద్ధికి చేపట్టాల్సిన అభివద్ధి పనులు నగర వాసులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించారు. చిత్తూరుకి యూనివర్సిటీ తీసుకురావడానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. స్కిల్ కళాశాల, హార్టికల్చర్, ఇతర విద్యావిభాగాల్లో కళాశాలలు ఏర్పాటు చేసి యూనివర్సిటీ సాధనకు కషి చేస్తామన్నారు. నగరానికి తాగునీటి సమస్య పరిష్కారం కోసం అడవిపల్లె రిజర్వాయర్ త్వరలో కార్యరూపం దాల్చుతుందన్నారు. నగరంలో రోడ్లు వెడల్పు ప్రతిపాదనకు అందరూ సహకరించాలని అన్నారు. చెన్నై, బెంగళూరు ఎక్స్ప్రెస్ కారిడార్ ద్వారా చిత్తూరు నుంచి రవాణా సౌకర్యం మెరుగుపడుతుందన్నారు. కంటైనర్ డిపో ఏర్పాటు ఫుడ్ ప్రాసెసింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. స్మార్ట్ సిటీ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షుడు తాండవ మూర్తి మాట్లాడుతూ నగర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై వెంటనే స్పందించి పరిష్కరించాలని కోరారు. చిత్తూరు జిల్లా విడిపోయిన తర్వాత అన్నివిధాలుగా వెనుకబడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నగరానికి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేసి అభివద్ధి పనులు చేపట్టాలని తెలిపారు. ఈ సమావేశంలో సంఘం కార్యదర్శి శివకుమార్, సభ్యులు మురళి, శ్రీదేవి, జయచంద్ర చౌదరి, కుమరేషన్, కార్పొరేటర్ మురళి, మున్నా అజ్మతుల్లా, కేశవరెడ్డి, అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌జీవో రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలను విజయవంతం చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎన్‌జీవో జిల్లా అధ్యక్షులు రాఘవులు

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: వచ్చే నెల 22, 23వ తేదీల్లో విజయవాడలో నిర్వహించనున్న ఎన్‌జీవో రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలను విజయవంతం చేయాలని ఏపి ఎన్‌జీవో జిల్లా అధ్యక్షులు రాఘవులు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక ఎన్‌జీవో భవన్‌లో జిల్లా కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి, ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి జవహర్‌రెడ్డిలు పాల్గొంటారని జిల్లాలోని ప్రతి తాలూకా యూనిట్ నుండి పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఎన్‌జీవో నాయకులు లక్ష్మీపతి, మురళి, పురుషోత్తంరెడ్డి, రమేష్, మహేష్, సురేష్, ప్రదీప్, సునీత లతో పాటు జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

టీటీడీ అటవీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-తిరుపతి టౌన్: తిరుమల తిరుపతి దేవస్థానం అటవీ విభాగంలో పనిచేస్తున్న కార్మికుల 362 మంది ఉంటే అందులో కొంతమందిని జూనియర్లను పర్మినెంట్ చేసి సీనియర్లుగా ఉన్న వాళ్లను టీటీడీ గాలికి వదిలేసిందని సిఐటియూ తిరుపతి నగర ప్రధాన కార్యదర్శి కే.వేణుగోపాల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. టీటీడీ మానవ సేవే మాధవ సేవ అని గొప్పగొప్పగా శ్లోకాలు రాసే టీటీడీ ఆచరణలో మాత్రం నిజానికి ఆ విధానాలకు భిన్నంగా వ్యవహరించడం సిగ్గుచేటు అని అన్నారు. టీటీడీ చేతిలో 200మంది కార్మికులను టైం స్కేల్ ఇచ్చే అధికారం ఉందని, పర్మినెంట్ చేసే అధికారం ప్రభుత్వం చేతిలో ఉందని, టీటీడీ చేతిలో ఉన్న అవకాశాన్ని కూడా వీరికి కల్పించకుండా దుర్మార్గంగా వ్యవహరించడం మంచిది కాదని అన్నారు. ఇప్పటికైనా కార్మికుల సమస్యలను సానుకూలంగా స్పందించి పరిష్కారం చేయాలని లేని పక్షంలో ఈనెల 27వ తేదీన అటవీ కార్మికుల దీక్షలు 1000లకు చేరుకుంటుంది కనుక ఈ కార్మికులకు అండగా తిరుపతిలో ఉండే 43 సిఐటియు అనుబంధ యూనియన్లు వీరికి సంఘీభావంగా నిధులు ఇవ్వడం, కార్మికులే నేరుగా వీరి పోరాటంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

ఏపిటిఎఫ్ కార్యవర్గ సమావేశం డిమాండ్

ఉపాధ్యాయులను సన్మానిస్తున్న జిల్లా నాయకత్వం

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ చిత్తూరు జిల్లా కార్యవర్గ సమావేశం ఆదివారం జైహింద్ పురపాలక పాఠశాల్లో జిల్లా అధ్యక్షులు గోపీనాథ్ అధ్యక్షతన జరిగింది. కార్యవర్గ సమావేశంలో ప్రధాన కార్యదర్శి నివేదిక అనంతరం మండల నాయకులు విన్నపాలు, స్థానిక ఉపాధ్యాయుల సమస్యలు సుదీర్ఘంగా చర్చించటమైనది. 117 జీవో, గ్యారంటీ పెన్షన్ స్కీంపై కార్యవర్గ సమావేశంలో చర్చించి, జీవో 117 ప్రభుత్వ పాఠశాలల మనుగడకు గొడ్డలిపెట్టులాంటిది. కాబట్టి వెంటనే 117 జీవోను రద్దు పరిచి, పాఠశాలలు బలోపేతానికి ప్రభుత్వం కషి చేయాలని డిమాండ్ చేశారు. జీపిఎస్ స్కీమును పక్కనబెట్టి ఒపిఎస్ పెన్షన్ స్కీంను అమలు చేయాలని కార్యవర్గం డిమాండ్ చేసింది. ఉన్నత పాఠశాలలో హెచ్ఎం, పీడీ పోస్టులు రద్దు వలన విద్యార్థులకు జరిగే నష్టాన్ని కార్యవర్గం సమావేశం చర్చించి, రాష్ట్ర సంఘానికి నివేదిక ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది. కార్యవర్గ సమావేశంలో ఇటీవల బదిలీపై, ఇతర మండలాలకు వెళ్ళిన ఉపాధ్యాయులు, పదోన్నతిపై ఇతర మండలాలకు వెళ్లిన 20మంది ఉపాధ్యాయులకు ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ చిత్తూరు జిల్లా శాఖ తరపున ఘనంగా సన్మానించడమైనది. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ముక్తార్ అహ్మద్, నాయకులు చంద్రశేఖర్ నాయుడు, సుబ్రమణ్యం, అమరనాథ్ రెడ్డి, విజయ కుమార్, మధు, బాలసుబ్రమణ్యం, టి.ప్రతాప్, ఆదిత్య, రాజశఖర, మహబూబ్ బాషా, గఫూర్, జగదీష్, నవీన్, మధుసూదన్, రజాక్ సుధాకర్, లక్ష్మీపతి, అఫ్జల్, వాసు, మునీర్ అహ్మద్ ఏపిటిఎఫ్ నాయకులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైభవంగా ఉత్తరానక్షత్ర పూజలు

ప్రజాశక్తి-నగరి: పట్టణ పరిధి బైపాస్ కూడలిలోని ధర్మశాస్త్రా అయ్యప్ప స్వామి ఆలయంలో ఆదివారం అయ్యప్పస్వామి జన్మనక్షత్రమైన ఉత్తరానక్షత్ర పూజలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం అయ్యప్పస్వామికి, పంచామృత అభిషేకాలు చేసి అర్చనలు చేయగా మధ్యాహ్నం అయ్యప్ప భజనలు, పూజలు చేశారు. భక్తులకు ఆలయంలో సహపంక్తి భోజనం నిర్వహించారు. ఈ పూజలకు శ్యామల, సుబ్రమణ్యం, ప్రతిమ, వసంతమ్మ, తిరుమల ఉభయదారులుగా వ్యవహరించారు.

పక్కా ప్రణాళికతో తిరుపతి అభివృద్ధి

- స్వచ్ఛ సర్వేక్షన్‌లో మెరుగైన ర్యాంకు సాధనకు కృషి - సమస్యలున్నచోట క్షేత్రస్థాయిలో కమిషనర్ హరిత

ప్రజాశక్తి- తిరుపతి టౌన్

తిరుపతి ఆధ్యాత్మిక ప్రాంతంతోపాటు స్మార్ట్ సిటీ కావడంతో వీఐపీల తాకిడి ఎక్కువ ఉండటంతో తిరుపతి అభివద్ధి పక్కా ప్రణాళికతో కమిషనర్ హరిత ఐఏఎస్ అధికారిగా విధులు నిర్వహిస్తున్నారు. ఇక్కడ అడిషనల్ కమిషనర్‌గా పనిచేసిన అవగాహన ఉండటంతో అభివృద్ధి ఆమె ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు. ముఖ్యంగా ప్రజా సమస్యలపై కమిషనర్ యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నారు.

నగరవాసులు తాగునీరు, మురుగునీటి కాలువలు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తోపాటు తడి, పొడి చెత్త సేకరణ పనులు కమిషనర్ హరిత హయాంలో ముమ్మరంగా చేస్తున్నారు. ప్రతి సోమవారం జరిగే గ్రీవెన్స్‌లో వచ్చే అర్జీలను ఎప్పటికప్పుడు ఆయా శాఖల సంబంధించిన అధికారులకు అర్జీలు ఇచ్చి సమస్యలు పరిష్కరించాలని ఆదేశిస్తున్నారు. రోజూ ఉదయం నుంచి రాత్రి వరకు కమిషనర్ హరిత ప్రజల నుంచి వచ్చిన సమస్యలు తెలుసుకుని ఆయా డివిజన్లో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు. ఆ సమస్యను పరిష్కరించడానికి కిందిస్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేసి సమస్య పరిష్కారం అయ్యేలా చూడాలని ఆదేశాలు ఇస్తున్నారు. స్మార్ట్ సిటీలో జరుగుతున్న పనులతో పాటు జనరల్ ఫండ్స్‌లో జరుగుతున్న పనులను క్షత్రస్థాయిలో పర్యటించి ఇటు అధికార అటు కాంట్రాక్టర్లకు దిశ నిర్దేశం చేస్తున్నారు. పనుల్లో కూడా నాణ్యత ప్రమాణాలు పాటించాలని పక్కాగా ఆదేశాలు జారీ చేస్తున్నారు. ఆయా సచివాలయాల్లో కమిషనర్ హరిత పర్యటించి ప్రజల నుంచి వచ్చిన అర్జీలు ఇతర వినతులను పరిశీలించి వారికి మెరుగైన సేవలు అందుతున్నాయా లేదా పరిశీలిస్తున్నారు. సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కమిషనర్ వారిపై చర్యలు తీసుకోవడానికి సైతం వెనుకాడటం లేదు. సచివాలయ సిబ్బంది ప్రజలకు జవాబుదారీతనంగా ఉండాలని కమిషనర్ హరిత అంటున్నారు. దీంతోపాటు ప్రజలకు నవరత్నాల పథకాలు అందుతున్నాయా లేదా అనేది నిత్యం సమీక్ష సమావేశాలు నిర్వహించి ఆదేశాలను జారీ చేస్తున్నారు. జగనన్న గహ నిర్మాణ పనులు రోసూ సమీక్షలు నిర్వహించి పనులు వేగవంతం అయ్యేందుకు ఇటు కాంట్రాక్టర్లకు అటు అధికారులకు సలహాలు సూచనలు జారీ చేస్తున్నారు. జగనన్న గహ నిర్మాణ పనులు వేగవంతం చేసి సుమారు 25 వేల మందికి గహప్రవేశాలు చేయించడానికి యుద్ధ ప్రాతిపదికంగా పనులు చేస్తున్నారు. నాడు నేడు పనులు పనులు పెండింగ్ లో ఉంటే వాటిని ఎప్పటికప్పుడు పనులు పూర్తి చేసేలా అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నారు. తూకివాకం వద్దనున్న తడి, పొడి చెత్త సేకరణ ఎలా జరుగుతుందో స్వయంగా కమిషనర్ పర్యటించి సలహాలు, సూచనలు ఇస్తున్నారు.

మాస్టర్ ప్లాన్ రోడ్లపై ప్రత్యేక శ్రద్ధ

నగరపాలక సంస్థ పరిధిలో 18 మాస్టర్ ప్లాన్‌లో భాగంగా 14 మాస్టర్ ప్లాన్ రోడ్లు చేపట్టారు. ఇందులో 60 ,80 ,100 అడుగుల రోడ్లు వేస్తున్నారు. ఇప్పటివరకు 9 మాస్టర్ ప్లాన్ రోడ్లు ప్రారంభించారు. మిగిలిన మాస్టర్ రోడ్ల పనులు జరుగుతున్నాయి. కమిషనర్ హరిత రోజూ పర్యటించి అక్కడ మౌలిక సదుపాయాల కల్పన పనులు ఎలా జరుగుతున్నాయో పరిశీలిస్తున్నారు. మాస్టర్ ప్లాన్ రోడ్లు స్థలాలు కోల్పోయిన వారికి టిడిఆర్ బాండ్ అరోలేనా లబ్ధిదారులకు ఇచ్చే విధంగా కమిషనర్ చర్యలు చేపట్టారు.

చురుగ్గా శ్రీనివాస సేతు పనులు

స్మార్ట్ సిటీ నిధులతో జరుగుతున్న శ్రీనివాస సేతు పనులు కమిషనర్ హరిత ఎప్పటికప్పుడు పర్యటించి పనులను నాణ్యత ప్రమాణాలు ఎలా చేస్తున్నారో పరిశీలిస్తున్నారు. తిరుపతి ప్రజలకు శ్రీనివాస సేతు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావడానికి

చర్యలు చేపట్టారు. ముఖ్యంగా రేణిగుంట-తిరుపతి మార్గంలోని రిలయన్స్ మార్టు వద్ద రెండు నెలల నుంచి ట్రాఫిక్ నిలిపివేసి పనులు చేస్తున్నారు. అక్కడ పర్యటించి రైల్వే బ్రిడ్జి వద్ద గెదర్లా ఏర్పాటు పనులను నిత్యం పరిశీలిస్తూనే ఉన్నారు. ఈ పనులు ఈ నెలాఖరులోపు పూర్తి చేసి ఆగస్టు ఒకటో తేదీ నుంచి తిరుపతి రేణిగుంట మార్గంలో వాహనాలను అనుమతించి ట్రాఫిక్

ఫ్రీ లెఫ్ట్ రోడ్లు నాణ్యత ప్రమాణాలు

తగ్గించడానికి ప్రయత్నాలు చేస్తున్నారు.

నగరంలో ట్రాఫిక్ సమస్య నివారణ కోసం కమిషనర్ హరిత ఆధ్వర్యంలో ఫ్రీ లెఫ్ట్ పనులు చేపట్టి ప్రజల వద్ద ఆధారాభిమానం పొందుతున్నారు. ముఖ్యంగా మ్యూజిక్ కాలేజ్ వద్ద వాహనాలు సులువుగా వెళ్లేందుకు రోడ్డు విస్తరణ చేసి వాహనాలు వెళ్లే విధంగా చేపట్టారు. అంతకుముందు ఎస్‌వీ క్యాంపస్ స్కూల్ వద్ద కాంపౌండ్ వాల్ తొలగించి ఫ్రీ లెఫ్ట్ పనులను చేపట్టారు. దీంతో కొంత వరకు ట్రాఫిక్ సమస్య తగ్గడం జరిగింది. వాటితోపాటు టౌన్ క్లబ్ వద్ద వందలాది వాహనాలు నిలబడిపోవడంతతో ప్రజలు ఇబ్బందులు గుర్తించి టౌన్ క్లబ్ కాంపౌండ్ వాల్ కొంతవరకు తొలగించి వాహనాలు వెళ్లేలా కమిషనర్ హరిత చర్యలు చేపట్టారు. దీంతో కొంతవరకు ట్రాఫిక్ తగ్గింది. ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న కోర్టు కార్యాలయం వెళ్లేందుకు వాహనదారులు న్యాయవాదులు ఇబ్బందులు పడుతుంటే తిరుపతి అర్బన్ ఎస్పీ ఆఫీస్ కార్యాలయం కాంపౌండ్ వాల్ కొంతవరకు తొలగించి రోడ్డు వేయడం జరిగింది. ఆ రోడ్డుతో చాలా వరకు ట్రాఫిక్ తగ్గడంతో కోర్టు వెళ్లడానికి ప్రజలు సులువుగా వాహనాల్లో వెళుతున్నారు. ఎంఆర్ పల్లి సీతమ్మ నగర్ వద్ద మాస్టర్ ప్లాన్ రోడ్డు వేయడంతో వెళ్లేందుకు సులువుగా మారింది.



బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్‌గా రెత్ విన్ ఓవైన్‌తో మున్సిపల్ కమిషనర్ హరిత, పక్కనే మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ భూమన అభినయరెడ్డి

స్మార్ట్ సిటీలో పనులు వేగం

తిరుపతి స్మార్ట్ సిటీలో జరుగుతున్న అభివద్ధి పనులు మరింత వేగవంతంగా చేసేందుకు కమిషనర్ హరిత చర్యలు చేపట్టారు. తుడా వద్ద స్మార్ట్ సిటీ నిధులతో జరుగుతున్న ఇండోర్ స్టేడియం పనులు చేయిస్తున్నారు. జిమ్ పనులు వేగవంతంగా చేయిస్తున్నారు. కమాండ్ కంట్రోల్ బిల్డింగ్ పనులతో పాటు రైల్వే స్టేషన్ సమీపంలో మల్టీ లెవెల్ కార్ పార్కింగ్ పనులు జరిగేలా చర్యలు చేపట్టారు.

స్వచ్ఛ సర్వేక్షన్ మెరుగైన ర్యాంకు కోసం

తిరుపతి స్మార్ట్ సిటీ కావడంతో స్వచ్ఛ సర్వేక్షన్ అనేక అవార్డులు తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్‌కు దక్కుతున్నాయి. గతంలో అడిషనల్ కమిషనర్ గా పనిచేసిన హరిత హయాంలో స్వచ్ఛ సర్వేక్షన్‌లో అనేక అవార్డులు వచ్చాయి. ఈ ఏడాది మొదటి ర్యాంకు వచ్చేందుకు చర్యలు చేపట్టారు. రోజూ ఉదయం పారిశుద్ధ్య పనులు ఎలా జరుగుతున్నాయో క్షేత్రస్థాయిలో పర్యటించి సిబ్బందికి సలహాలు, సూచనలు ఇస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాల గోడలపై అందమైన పెయింటింగ్‌లు వేసి స్వచ్ఛ సర్వేక్షన్ ప్రాముఖ్యతను తెలియజేస్తున్నారు. తడి పొడి చెత్త తో ఎరువుల తయారీ చేపడుతున్నారు. మురుగునీటితో మంచినీరుగా మార్చి రైతులకు వివిధ కంపెనీలకు ఆ నీటిని సరఫరా చేసే విధంగా చర్యలు చేపట్టారు. కమిషనర్ హరిత పనుల విషయంలో రాజీ పడకుండా ముందుకు పోతూ అందరి ప్రశంసలు అందుకుంటున్నారు.

టీటీడీ ఈవో ధర్మారెడ్డితో శ్రీనివాస సేతు పనులపై మాట్లాడుతున్న కమిషనర్ హరిత

ఎర్రచందనం కేసులపై శ్రద్ధ తీసుకోవాలి

ప్రజాశక్తి-తిరుపతి సిటీ : జిల్లా పోలీసు కమాండ్ కంట్రోల్ కాన్ఫరెన్స్ హాల్ నుండి తిరుపతి జిల్లా ఎస్‌పి పి.పరమేశ్వర రెడ్డి జిల్లాలోని ఎస్సై, ఆపై స్థాయి అధికారులతో జూమ్ మీటింగ్ నిర్వహించి ఎర్రచందనం కేసులపై సమీక్షించారు. జిల్లాలో పెండింగులో ఉన్న కేసులకు కారణాలపై ఆరా తీశారు. పెండింగ్ లేకుండా ఒక కార్యాచరణను రూపొందించి ఎలా అమలు పరచాలో తగు సూచనలు, సలహాలపై దిశానిర్ధేశం చేశారు. ప్రతి శనివారం జిల్లాలోని ఎస్‌డీపీవోలు అందరూ తమ పరిధిలో ఉన్న ఎర్రచందనం కేసుల పురోగతిపై సమావేశమై సమీక్షించుకుని ఈ వారంలో సాధించిన పురోగతిని బేరీజు వేసుకుని వచ్చే వారానికి అమలు చేయాల్సిన కార్యాచరణను సమిష్టిగా రూపొందించాలన్నారు. సమర్ధవంతంగా అమలు పరిచి ఎర్రచందనం కేసులను పూర్తిగా పరిష్కరించడానికి కృషి చేయాలన్నారు. కోర్టు సెలవు దినాలలో కోర్టు జారీ చేసిన ఎన్‌బీడబ్ల్యూఎస్ అరెస్టు వారెంట్‌లు, సమన్లు, నోటీసులు పెండింగ్ లేకుండా అన్నింటిని పూర్తిగా సంబంధిత వ్యక్తులకు అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ పరిపాలన వెంకట్రావు, కమాండ్ కంట్రోల్ డీఎస్పీ రవికుమార్, డి.సి.ఆర్.బి సి.ఐ చంద్ర శేఖర్ పిళ్లై, ఎస్సైలు పాల్గొన్నారు.

మహిళా వర్సిటీలో జాతీయ వర్క్‌షాప్

ప్రజాశక్తి-క్యాంపస్: శ్రీ పద్మావతి మహిళా విశ్వ విద్యాలయంలో "డిఎస్ఐఆర్ పిఆర్ఐఎస్ఎం స్కీమ్, ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్‌పై దాని ప్రభావం" అనే అంశంపై జాతీయ వర్క్‌షాప్ సావేరి అతిథి గహంలో నిర్వహించారు. వర్క్‌షాప్‌కు రిజిస్ట్రార్, ప్రొఫెసర్ ఎన్.రజని అధ్యక్షత వహించారు. వర్క్‌షాప్‌లో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్. డి. భారతి శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని టిఓసిఐసి కేంద్రం లక్ష్యాలు , విజయం గురించి వివరించారు. కీ నోట్ స్పీకర్ డాక్టర్ రామానుజ్ బెనరేజీ న్యూ ఢిల్లీలోని డిఎస్ఐఆర్ మద్దతుతో పిఆర్ఐఎస్ఎం పథకంతో అందించబడిన ప్రయోజనాలు, అవకాశాలను న్యూ ఢిల్లీలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇండస్ట్రియల్ సైంటిఫిక్ రీసెర్చ్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైంటిస్ట్-ఎఫ్, సభ్య కార్యదర్శి వివరించారు. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో టిఓసిఐసి సెంటర్ కో-ఆర్డినేటర్, ప్రొఫెసర్ పి.జ్యోత్స్న, కో-ఆర్డినేటర్, డి.సుజాత, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డిని కలిసిన సునీల్ చక్రవర్తి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): రాష్ట్ర రవాణాశాఖ సభ్యులుగా ఎన్నికైన సునీల్ చక్రవర్తి ఆదివారం తిరుపతి శాసన సభ్యులు భూమన కరుణాకర్‌రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ 25వ డివిజన్ కార్పొరేటర్ నరసింహాచారి, అధ్యక్షులు ఇరిగిశెట్టి నరేంద్ర, సెల్వ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీతోనే రాష్ట్ర అభివృద్ధి

ప్రజాశక్తి-రేణిగుంట: రేణిగుంట మండలంలోని తారకరామానగర్ అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని టిడిపి శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్‌ఛార్జి బొజ్జల సుధీర్‌రెడ్డి సతీమణి బొజ్జల రిషితారెడ్డి తెలిపారు. ఆదివారం మీ ఆశీర్వాదం కోసం ఇంటింటికి మీ బొజ్జల కార్యక్రమం 4వరోజు మండలంలోని కరకంబాడి పంచాయతీ తారకరామ నగర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. టిడిపి యూనిట్ ఇన్‌ఛార్జి రావిళ్ల మునిరాజనాయుడు, టీడీపీ మండల అధ్యక్షులు మునిచంద్రారెడ్డి, పట్టణ అధ్యక్షుడు మహబూబ్‌బాషా, కరకంబాడి క్లస్టర్ ఇన్‌ఛార్జి బుజ్జి నాయుడు పాల్గొన్నారు.

వెంకటేశ్వర్లు కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-బాలాయపల్లి: వెంకటేశ్వర్లు కుటుంబానికి అండగా ఉంటామని వెంకటగిరి మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ అన్నారు. ఆదివారం పార్థివదేహానికి పూలమాల వేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆయన వెంట రాష్ట్ర కార్యదర్శి గంగోడు నాగేశ్వరరావు, బాలాయపల్లి మండల క్లస్టర్ ఇన్‌ఛార్జి రాయి సత్యనారాయణ, సీనియర్ నాయకులు కొర్రపాటి రామచంద్రయ్య నాయుడు, నియోజకవర్గ రైతు విభాగ నాయకులు శేషమ నాయుడు, నాయకులు పెద్ద వెంకటేశ్వర్లు, మాధవ్ నాయుడు, వెంకటేష్ గౌడ్, రాష్ట్ర ఐటీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి ఘట్టమనేని వెంకటరమణ, మండల ఐటీడీపీ కోఆర్డినేటర్ ప్రసన్న కుమార్, డక్కిలి ప్రధాన కార్యదర్శి బల్లమ్ కుమార్, తిరుపతి యువత కార్యదర్శి ఆవుల మురళి,టిఎన్ ఎస్ఎఫ్ నాయకులు హేమంత్, సుకుమార్, నాని, గ్రామ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సంస్కారం నేర్పాల్సింది తల్లిదండ్రులే..!

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: పిల్లలకు సంస్కార విలువలను నేర్పడంలో తల్లిదండ్రులదే ప్రధాన బాధ్యత తీసుకోవాలని డైనమిక్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బొప్పన శ్రీనివాస్ సూచించారు. బి.ఎన్. కండ్రిగలోని పూజిత బాలికల జూనియర్ కళాశాలలో సహజ సంపద సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన జాతీయ తల్లిదండ్రుల దినోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువులతో పాటు శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విశ్రాంత డ్రాయింగ్ ఉపాధ్యాయులు ఏవీవీ సత్యనారాయణను ఘనంగా సన్మానించారు. సహజ సంపద సంస్థ వ్యవస్థాపకులు సురేష్‌నాయుడు, డైనమిక్ ఫౌండేషన్ ప్రతినిధి బాలకృష్ణ పాల్గొన్నారు.

సరసమైన ధరలకే డ్రాగన్ ఫ్రూట్

ఫ్రూట్‌ను చూపిస్తున్న నిర్వాహకులు

ప్రజాశక్తి-కార్వేటినగరం: కార్వేటినగరం పంచాయతీ పరిధిలోని సుద్దగుంట గ్రామానికి చెందిన రైతు రమేష్, సుగుణలు ఆధ్వర్యంలో అర ఎకరాల్లో డ్రాగన్ ఫ్రూట్ పంట ఏర్పాటు చేశారు. ఒంగోలు నుండి 150 కిలో మీటర్ల దూరంలో పులిపాడు గ్రామం నుండి జంబో డ్రాగన్ వెరైటీ (పింక్) 560 మొక్కలు తీసుకొని వచ్చి పొలంలో ఏర్పాటు చేశారు. ఒక్క మొక్క ఖరీదు రూ.100 రూపాయల అని తెలియజేశారు. ప్రస్తుతం ఏడాది పూర్తై జూన్ నెలలో పంట కోత దశకు రావడంతో దాదాపుగా 150 కేజీలు పైగా కోసి అమ్ముకాలు చేసినట్లు పేర్కొన్నారు. ఒక్కో కేజీ రూ.100లు మాత్రమేనని వివరించారు. తిరుపతి, చిత్తూరు, పుత్తూరు పట్టణంలో రూ.250 నుండి 300ల వరకు అమ్ముతున్నారని ప్రస్తుతం రూ.7లక్షలు ఖర్చు అయిందని అయితే నిరుపేదలందరికీ అందుబాటులో ఉండే విధంగా కేజీ రూ.100రూపాయలకే అమ్ముతున్నట్లు తెలిపారు. ఈ ఫ్రూట్ తినడం వల్ల వ్యాధి నిరోధకశక్తి పెంచడంతోపాటు షుగర్, బీపీలకు ఎంతో ఉపశమనం కలిగిస్తుందని తెలిపారు. రైతులు ఈ పంట పండించాలంటే మొక్కలు కూడా సరఫరా చేస్తామని నిర్వాహకులు తెలిపారు. ఫ్రూట్ కావలసిన వారు 995912590 మధు, 9701207070 రమేష్ సంప్రదించాలని కోరారు. ఇప్పటివరకు చిత్తూరు, తిరుపతి చుట్టుపక్కల ప్రాంతాల వారు పొలం వద్దకి వచ్చి తీసుకుని వెళుతున్నారని పేర్కొన్నారు.

విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న జేఏసీ నాయకులు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): విద్యుత్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం స్పందించి పరిష్కరించాలని ఏపీ పవర్ ఎంప్లాయిస్ జేఏసీ ఛైర్మన్ పి.చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. యాజమాన్యానికి ఇచ్చిన నోటీసు మేరకు ఈనెల 27 నుంచి దశల వారి ఆందోళనలు చేపడతామని ఆదివారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన అన్నారు. గత రెండేళ్లగా పరిష్కారానికి నోచుకోకుండా ఉన్న సమస్యలు పరిష్కరించడంలో అలసత్వం సరికాదన్నారు. విద్యుత్ శాఖలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులనే రెగ్యులర్ చేయాలన్నారు. 1999- 2004 మధ్య రిక్రూట్ అయిన ఉద్యోగులకు జీపీఎఫ్, పెన్షన్ సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వ సీపీఎస్ ఉద్యోగులతో సమానంగా సర్వీసులో ఉన్న ఈపీఎఫ్ హోల్డర్లకు అమలు చేయాలని డిమాండ్ చేశారు. జేఎల్ఎం గ్రేడ్ -2 సేవల క్రమబద్ధీకరణ, మతుల కుటుంబాలపై ఆధారపడిన వారికి కారుణ్య నియామకాలు చేపట్టి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లోనున్న డీఏలను విడుల చేయడంతో పాటు వేతన సవరణ వెంటనే ఖరారు చేయాలని కోరారు. ప్రమాద కటికల సంస్థలో నిరంతరం వత్తిని చేపట్టే ఉద్యోగుల సమస్యలను సీఎం దష్టికి తీసుకెళ్లకపోవడంతోనే సమస్యలు అపరిష్కతంగా ఉన్నాయన్న భావన కలుగు తోందన్నారు. విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తమ సమస్యలను ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లడం జరిగిందని, త్వరగతిన పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. తమ సమస్యల పరిష్కారం కోసం యాజమాన్యానికి తాము ఇచ్చిన నోటీసుల మేరకు ఈనెల 27 నుంచి దశల వారి ఆందోళనలు చేపట్టడం జరుగుతుందని, తర్వాత ఆగస్టు 10వ తేదీ నుంచి సమ్మె బాట పట్టక తప్పదన్నారు. ఈ సమావేశంలో జేఏసీ ప్రతినిధులు ప్రతాప రెడ్డి, కేవీ.శేషారెడ్డి, రాఘవరెడ్డి, వి. గోపి, నాగప్రసాద్, రవికుమార్ పాల్గొన్నారు.

దివ్యాంగులకు నిత్యావసర సరుకుల పంపిణీ

ప్రజాశక్తి-గూడూరు టౌన్ : గూడూరు పట్టణంలోని డి.ఎన్.ఆర్ కమ్యూనిటీ హాల్ ఆడిటోరియంలో రోటరీ క్లబ్ వెస్ట్ ఆధ్వర్యంలో రోటరీ దివ్యాంగుల భరోసా కార్యక్రమంలో భాగంగా దివ్యాంగులకు నిత్యావసర సరుకులు అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీనియర్ రొటేరియన్ ఎల్లసిరి గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ రోటరీ క్లబ్ వెస్ట్ గత సంవత్సరం దివ్యాంగుల భరోసా కార్యక్రమం ప్రారంభించి దిగ్విజయంగా ప్రతినెలా క్రమం తప్పకుండా కొనసాగిస్తున్నారని తెలిపారు. క్లబ్‌కు ఇటీవల నూతన కమిటీ ఏర్పడిందని.. రాబోయే రోజుల్లో నూతన కమిటీ ఆధ్వర్యంలో మంచి సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు నరసప్ప, ఉపాధ్యక్షులు వాసు గౌడ్, బొమ్మిడి శ్రీనివాసులు, శివప్రసాద్, నాసిన నాగులు, గిరి, దాతలు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: విద్యార్థుల సమస్యలపై సోమవారం రాష్ట్రవ్యాప్తంగా విద్యా సంస్థ బంద్ నిర్వహిస్తున్నట్లు టిఎన్ఎస్ఎఫ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు తెలిపారు. ప్రభుత్వ విద్యావ్యవస్థ బలోపేతం కోసం చేపడుతున్న బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు స్థానిక పివికెఎన్ కళాశాల్లో కరపత్రాలను విడుదల చేశారు. ఈసందర్భంగా విద్యార్థిసంఘం నాయకులు ప్రభుతేజ, ప్రవీణ్ కుమార్‌లు మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం వచ్చిన నాలుగు సంవత్సరాలలో విద్యార్థులకు అనేక సమస్యలున్నాయి. ప్రభుత్వ జూనియర్ కాలేజ్‌లో ఉచిత పుస్తకాలు పంపిణీ, మధ్యాహ్న భోజన పథకం, పాఠశాల విలీనం, ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజు దోపిడీ, అమ్మఒడి, విద్యాదీవెన వసతి దీవెన ఫీజుమెంబర్స్ బకాయిలు, ప్రభుత్వ సాంఘిక సంక్షేమ హాస్టల్లో మౌలిక వసతులు, మిస్ ఛార్జీలు పెంచాలని, జీవో నెంబర్ 77ను రద్దు చేయాలని, వైద్యవిద్య కళాశాలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ వర్గాలకు 50 శాతం సీట్లు కన్వీనర్ కోటలో కేటాయించాలని అనేక విద్యార్థి సమస్యలపై బంద్ చేపడుతున్న పడుతున్నామన్నారు. కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ చిత్తూరు పార్లమెంటు ఉపాధ్యక్షుడు గోకుల ఆదిత్య, ప్రధాన కార్యదర్శి బాలాజీ, పూతలపట్టు మండల అధ్యక్షులు భార్గవ్, గుడిపాల మండల అధ్యక్షులు శ్యామ్, చిత్తూరు మండల అధ్యక్షుడు ప్రేమ్ కుమార్, కార్యదర్శి గిరీష్ చౌదరి, ఏఐఎస్ఎఫ్ నాయకులు హేమంత్ రెడ్డి, చైతన్య, శశాంక్, చందు పాల్గొన్నారు.

అర్థశాస్త్ర కోర్సుతో ఉన్నత అవకాశాలు

ప్రజాశక్తి-క్యాంపస్: శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని 2023-24 విద్యాసంవత్సరానికి రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ఏపీ పీజీ సెట్ 2023లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు అర్థశాస్త్రంలో ఉన్నతమైన అవకాశాలు ఉంటాయని విభాగాధిపతి ఆచార్య ఆర్.సునీత పేర్కొన్నారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఏపీ పీజీ సెట్ 2023 లో ఆర్థిక శాస్త్రంలో ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో అన్ని రకాల సదుపాయాలతో పాటు మంచి ఉన్నతమైన అవకాశాలు ఉంటాయని వెల్లడించారు. ఎస్వీయూలోని ఆర్థిక శాస్త్రంలో విభాగానికి ప్రత్యేకంగా గ్రంథాలయం ఉందని తెలిపారు. పీజీ, డిగ్రీ, ఇంటర్, న్యాయవిద్య కళాశాలలో ఆర్థిక శాస్త్రం బోధించడానికి మంచి అవకాశాలుంటాయన్నారు. ఎస్వీయూలోనే ఆర్థిక శాస్త్రంలో చేరేందుకు మంచి అవకాశం ఉందని, అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

జెండర్ స్టడీస్ కోర్సుతో భవిష్యత్తు

ప్రజాశక్తి-క్యాంపస్: తిరుపతిలోని స్థానిక శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఎంఏ జెండర్ స్టడీస్ కోర్సును అందిస్తోందని జెండర్ స్టడీస్ విభాగాధిపతి డాక్టర్ నీరజ తెలిపారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ ఎం.ఏ. జెండర్ స్టడీస్ విభాగం ఆధ్వర్యంలో రెండు కోర్సులలో ఎమ్.ఏ.జనరల్ స్టడీస్‌కి 25 సీట్లు, (ఎకనామిక్స్) ఆర్థిక శాస్త్రం కోర్సులో 25 సీట్లు ఉన్నాయని వివరించారు. విద్యార్థినిలు జెండర్ స్టడీస్ కోర్స్ చదవడంతో ఎన్నో ఉప యోగాలు, ఉన్నతమైన అవకాశాలు, ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. ఇతర అన్ని రకాల పోటీ పరీక్షలను రాయడానికి ఉపయోగపడే ఈ కోర్సును చది వినవారికి మేనేజ్మెంట్, ప్రభుత్వ, ప్రభుత్వేతర, స్వచ్ఛంద సంస్థలు తదితర రంగాలలో ఉన్నత ఉద్యోగాలు పొందే అవకాశం ఉంటుందన్నారు. శ్రీ పద్మావతి మహిళా విశ్వ విద్యాలయంలో సురక్షితమైన హాస్టల్ వసతితో పాటు, ఆహ్లాదకరమైన వాతావరణంలో దేశ, విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్న ఎంఏ జెండర్ స్టడీస్, ఎకనామిక్స్ కోర్సులలో చదవాలని.. ఆసక్తి కలిగి ఉన్న విద్యార్థినులు వివరాలకు మహిళా అధ్యయన కేంద్రం విభాగాధిపతి సెల్ నెం: 9849835921 కు లేదా 8500860090, 9491387231 ను సంప్రదించాలని కోరారు.

ఉచిత కంటి వైద్యసేవలు

ప్రజాశక్తి-గూడూరు టౌన్: గూడూరు పట్టణంలోని జైన్ సంఘం ఆధ్వర్యంలో డీఎన్ఆర్ కమ్యూనిటీ హాల్లో ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. వైద్య శిబిరానికి పట్టణ, చుట్టుపక్కల గ్రామాల నుంచి కంటి సమస్యలు ఉన్నవారు వచ్చి పరీక్షలు చేయించుకున్నారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు, కళ్లద్దాలను అందజేశారు. జైన్ సంఘం సభ్యులు ధర్మీచంద్, బి.సురేష్ , బి. కేతన్, రమేష్ కుమార్, సుభాష్, అజిత్, చిన్న రాజ్, నితీష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

కంటివైద్య సేవలు

సూళ్లూరుపేట: సూళ్లూరుపేటలోని లయన్స్ క్లబ్ ఆఫ్ సూళ్లూరుపేట షార్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో నేత్ర వైద్యశిబిరం జరిగింది. కొగిలి జయరామిరెడ్డి చారిటబుల్ సొసైటీ సహకారంతో తిరుపతికి చెందిన శ్రీ వెంకటేశ్వర అరవింద కంటి ఆసుపత్రి వైద్యులు సేవలు అందించారు. డాక్టర్ పరమేశ్వరరావు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఆదిశేషారెడ్డి, కార్యదర్శి శ్రీనివాసులు జెట్టి, ప్రాజెక్టు ఛైర్మన్ వసుంధర, కాళంగి ప్రభాకర్, కృష్ణారెడ్డి, రాజేష్, మోహన్ పాల్గొన్నారు.

టీటీడీ కార్మికులకు న్యాయం చేయాలి

ప్రజాశక్తి-నాయుడుపేట: తిరుపతి జిల్లా కేంద్రంలో టీటీడీ కార్మికులు తమ సమస్యలు పరిష్కారం కోరుతూ రిలే దీక్షలు చేస్తున్నారు. వీరికి మద్దతుగా సీఐటీయూ ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కార్యదర్శి ముకుంద మాట్లాడుతూ టీటీడీలో అటవీ కార్మికులుగా 30 సంవత్సరాలుగా పనిచేశారు. అయితే వారిని ఆ కారణం విధుల నుండి తొలగించడం అన్యాయమన్నారు. ఈనెల 27 నాటికి రిలే దీక్షలు 1000 రోజులు పూర్తి అవుతున్న సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుల చాపల వెంకటేశ్వర్లు, రాజశేఖర్‌రెడ్డి వీరాస్వామి, కుమార్, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న విద్యాకానుక కిట్ల పంపిణీ

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: స్థానిక ప్రభుత్వ బాలుర జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆదివారం రెండో విడత జగనన్న విద్యా కానుక కిట్లను పంపిణీ చేశారు. ప్రతి విద్యార్థి జగనన్న విద్యా కానుకను అందుకుని చదువులో ముందుకు సాగాలని ఎంఈవో బాలయ్య, పాఠశాల తల్లిదండ్రుల కమిటీ ఛైర్మన్ ఆర్కట్ శంకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి ఆకాంక్షించారు.

నిరాశ్రయులకు అన్నదానం

ప్రజాశక్తి-గూడూరు టౌన్ : గూడూరు పట్టణంలోని పటేల్ వీధిలోని సాయి సత్సంగం నిర్వాహకులు డాక్టర్ కోట సునీల్ కుమార్ ఆధ్వర్యంలో గూడూరు పట్టణ పరిసర ప్రాంతాల్లోని నిరాశ్రయులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఆదివారం క్రమం తప్పకుండా అన్నదానం నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కోట ప్రకాశం , కిషోర్ ,సూర్యనారాయణ, జయ, వంశీ, శివయ్య, తదితరులు పాల్గొన్నారు.

కార్మిక సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-రేణిగుంట: కార్మిక సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ అన్నారు. ఆదివారం రేణిగుంట మండల ఏఐటీయూసీ-4వ మహాసభ రేణిగుంట పంచాయతీ కార్యాలయం ఆవరణలో జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ శ్రీకాళహస్తి నియోజకవర్గం కార్యదర్శి జనమాల గురవయ్య మాట్లాడుతూ పంచాయతీ కార్మికుల వేతనాలు కనీసం రూ.15 వేలు పెంచాలన్నారు. ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వైఎస్ మణి, మండల సీనియర్ నాయకులు మురళీ, రేణిగుంట మండల అధ్యక్ష కార్యదర్శులు కార్తీక్, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

మనోవికాసమే ప్రగతికి సోపానం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: మనోవికాసమే ప్రగతికి సోపానమని ప్రముఖ మనోవికాస నిపుణులు దొరయ్ రాజ్ అన్నారు. పట్టణంలోని తెలుగు గంగ కాలనీలో ఉన్న ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో ఆదివారం యంగ్ ఎంప్లాయిస్ సోషల్ సర్వీస్ (యస్) ఆధ్వర్యంలో విద్యార్థులకు మనోవికాసంపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన దొరై రాజ్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలంటే అందుకు తగిన ముందస్తు ప్రణాళిక ఆవశ్యకమన్నారు. లక్ష్యసాధనలో ఎదురయ్యే ఆటంకాలను ఆయుధాలుగా మార్చుకొని ముందుకు సాగాలని చెప్పారు. విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో వాళ్ల సమస్యలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఒత్తిడిని అధిగమించాలని మానవ సంబంధాలు మెరుగుపరచుకోవాలని సూచించారు. అనంతరం యస్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు దొరై రాజ్ రచించిన శిఖరాగ్రస్థాయికి చేరుకోవాలనుందా పుస్తకాలు, చెప్పులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో యస్ సంస్థ అధ్యక్షులు హేమ కుమార్, ప్రిన్సిపల్ లలితమ్మ, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు, సంస్థ సభ్యులు కాంగ్రెస్, రమేష్, కణ్ణన్, శ్రీను, చంద్ర, సురేష్, సిఆర్పిలు ప్రదీప్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్వీసీఈలో ముగిసిన అధ్యాపకుల శిక్షణ తరగతులు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి-కరకంబాడి మార్గంలోని గత ఐదు రోజులుగా కొనసాగిన అధ్యాపకుల శిక్షణ తరగతులు ఆదివారంతో ముగిశాయని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. సుధాకర్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఐఐటి తిరుపతి నుండి రిసోర్స్ పర్సన్‌గా డాక్టర్ నిఖిల్ త్రిపాఠి, డాక్టర్ కమలాకాంత్ సేలి ' అప్లికేషన్ లేయర్ డిఓస్ అటాక్స్', ' డిజైన్ ఆఫ్ అడ్వాన్స్డ్ సెక్యూరిటీ సిస్టమ్స్ ఫర్ క్లౌడ్ నెట్వర్క్' అనే అంశాలపై అధ్యాపకులకు వివరణాత్మక సందేశం ఇచ్చారు. యూనివర్సిటీ ఆఫ్ బిడిటి నుండి వచ్చిన డాక్టర్ మహమ్మద్ రఫీ ' రీసెర్చ్ చాలెంజెస్ ఇన్ సైబర్ సెక్యూరిటీ అండ్ వేరియస్ టూల్స్ టూ రిస్వాల్వ్ సైబర్ సెక్యూరిటీ ఇష్యూస్' పై అవగాహన కల్పించారు. ఈ ఐదు రోజులపాటు సైబర్ సెక్యూరిటీ, బ్లాక్ చైన్ టెక్నాలజీ పై నిర్వహించిన అవగాహన కార్యక్రమాలు కళాశాల అధ్యాపకులకు ఎంతగానో ఉపయోగపడ్డాయని, ఈ అవగాహన కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన జేఎన్టీయూఏ అనంతపురం వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని ప్రిన్సిపాల్ తెలిపారు. కార్యక్రమంలో సిఎస్సి విభాగాధిపతి స్వాతి, ఐటి విభాగాధిపతి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కులదేవతల పూజలకు ఆంక్షలు లేవు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయానికి అనుబంధంగా ఉన్న భరద్వాజ తీర్థంలో కుల దేవతల పూజలకు ఎలాంటి ఆంక్షలు లేవని ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు తెలిపారు. ఆదివారం భరద్వాజ తీర్థంలో కులదేవతలకు పొంగళ్లు పెట్టడానికి వెళ్లిన స్థానికులను అక్కడ విధుల్లో ఉన్న సెక్యూరిటీ గార్డులు అభ్యంతరం పెట్టడంపై పలువురు స్థానికులతో పాటు హిందూధార్మిక మండలి సభ్యులు గరికపాటి రమేష్ బాబు ఆధ్వర్యంలో అంజూరు తారక శ్రీనివాసులుకు ఫిర్యాదు చేశారు. దీనిపై ఆయన స్పందించి అక్కడ విధులు ఉన్నవారిని ఎలాంటి ఆంక్షలు పెట్టవద్దని ఆదేశించారు. ఈ సందర్భంగా అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీకాళహస్తి స్థానికులకు పానగల్ ఏరియాలో ఉండేవాళ్లు ఏపీ సీడ్స్ లో, బ్రిడ్జి కి ఇటువైపు ఉన్నవారు భరద్వాజ తీర్థంలో తమ కులదైవాలకు పుట్టువెంట్రుకలు సమర్పించడం, వివాహ తదితర శుభకార్యాల ముందు కులదేవతలకు పూజలు చేయడం ఆనవాయితీగా వస్తోందన్నారు. అలాంటి వాటికి ఎక్కడా అభ్యంతరాలు పెట్టడానికి వీలు లేదన్నారు. అయితే ఇక్కడ జంతుబలికి అనుమతి లేదన్నారు. పొంగళ్లు పెట్టి పూజలు చేసుకోవడానికి అభ్యంతరం లేదని తెలిపారు. భక్తులు ఇది గమనించి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

విద్యాసామాగ్రి పంపిణీ

ప్రజాశక్తి-కోట: కోట మండలంలోని సిద్ధవరం గ్రామానికి చెందిన రాయపు సుమన్, ప్రమీలమ్మల పిల్లల పుట్టినరోజు సందర్భంగా కోటలోని బాలసదనం వసతి గహం విద్యార్థినులకు ఆదివారం విద్యాసామాగ్రిని అందించారు. శ్రీ షిరిడి అక్షయ సేవ సమితి నిర్వాహకులు అల్లం రమణయ్య ఆధ్వర్యంలో మోక్షజ్ఞ సాయి, మోహిత్ సుమంత్‌ల జన్మదిన వేడుకలను నిర్వహించారు. వార్డెన్ దుర్గాదేవి, సిబ్బంది పాల్గొన్నారు.

మాతమ్మ అమ్మవారి సేవలో బొల్లినేని

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి రూరల్: మండలంలోని వేలవేడు పంచాయతీ అరుంధతి వాడలో జరుగుతున్న మాతమ్మ కొలుపులో రాచగున్నేరి పంచాయతీ మాజీ సర్పంచ్, జె.కె. స్టీల్స్ అధినేత బొల్లినేని జగన్నాథం నాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జగన్నాథం నాయుడుకు స్వాగతం పలికి సన్మానించారు. అమ్మవారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో బొల్లినేని అనుచరులు, భక్తులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి-నెల్లూరు బస్సు సర్వీసులు ప్రారంభం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి- నెల్లూరు మధ్య ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ సర్వీసులను ఆదివారం శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తి నుంచి నెల్లూరుకు ఆర్టీసీ సర్వీసులను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. మొదట విడతగా శ్రీకాళహస్తి డిపో నుంచి నెల్లూరుకు రెండు సర్వీసులు నడుపుతామన్నారు. ప్రయాణీకుల రద్దీని అనుసరించి తదుపరి నిర్ణయం తీసుకుంటామన్నారు. నెల్లూరుకు వెళ్లే ప్రయాణీకులు ఈ అవకాశం వినియోగించుకోవాలని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డి కోరారు. అలాగే శ్రీకాళహస్తి నుంచి తిరుచానూరు, విజయవాడ, అన్నవరం, విశాఖపట్నంకు త్వరలో బస్సులు ఏర్పాటు చేయనున్నామని ఆయన తెలిపారు. అలాగే ఆలయానికి ప్రత్యేకంగా బ్యాటరీ బస్సులు ఏర్పాటు చేసే విధంగా అధికారులతో మాట్లాడుతామన్నారు. కార్యక్రమంలో డిపో మేనేజరు రాజవర్ధనరెడ్డి, ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, గుమ్మడి బాలకష్ణయ్య, పగడాల రాజు, వయ్యాల కష్ణారెడ్డి, రత్నం రెడ్డి, తిరుపతి జిల్లా వక్ఫ్ బోర్డు ఛైర్మన్ షేక్ సిరాజ్ భాషా, ధర్మకర్తల మండలి సభ్యులు సాధన మున్నారాయల్, జయశ్యామ్, గోరా, చిట్టి వేలు జయగోపాల్, ఫజల్,బాబు, యతిరాజులు, కొల్లూరు హరి నాయుడు, పఠాన్ ఫరీద్, మధు రెడ్డి, పసల సురేష్, అపోలో నజీర్, శ్రీవారి సురేష్, పులి రామచంద్ర, వైయస్సార్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏసి రాయలు, సెక్రటరీ ఎంఎస్ మణి, సీసీఎస్ డెలికేట్ బాలాజీ, వర్కింగ్ ప్రెసిడెంట్ అంకిరెడ్డి, ట్రెజరర్ ఆర్ముగం, జోనల్ లీడర్ శ్యామ్ కుమార్, సూరిబాబు, ఎస్ఎస్ బాషా తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నేదురుమల్లి హరీష్ చంద్రారెడ్డి జన్మదినం

ప్రజాశక్తి-కోట: కోట మండలంలోని నెల్లూరుపల్లి కొత్తపాలెం పంచాయతీకి చెందిన వైసీపీ యువ నాయకులు నేదురుమల్లి హరీష్ చంద్రా రెడ్డి జన్మదిన వేడుకలను విద్యానగర్‌లోని రఘురామిరెడ్డి అపార్ట్మెంట్‌లో వైసీపీ నాయకులు, అభిమానులు, గ్రామస్థుల నడుమ ఘనంగా నిర్వహించారు. నేదురుమల్లి హరీష్ చంద్రారెడ్డి రాబోయే రోజుల్లో రాజకీయ రంగంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో నేదురుమల్లి అనితారెడ్డి, వైసీపీ నాయకులు విమలాకర్ రెడ్డి, వైసీపీ నాయకులు, వాలంటీర్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.

మునిలక్ష్మమ్మ మృతికి నివాళులు

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: టీడీపీ నాయకుడు జీవరత్నం నాయుడు తల్లి గాలి మునిలక్ష్మమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. ఆదివారం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి గాలి భానుప్రకాష్ పుత్తూరుకు చేరుకుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గాలి జీవరత్నంనాయుడు, గాలి సుబ్రహ్మణ్యం నాయుడు, గాలి గోపీనాథ్‌లను పరామర్శించారు. గంజి మాధవయ్య, డీజీ ధనపాల్, ఎన్ఎన్ ధనపాల్, మోహన్, కరుణ యాదవ్, రమేష్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆస్టర్ నారాయణాద్రిలో క్రీడా సమ్మేళనం

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్ గత ఏడాది మోకాలి కీళ్ల మార్పిడి ఆపరేషన్ చేయించుకున్న రోగులకు ఆదివారం క్రీడా సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. స్థానిక రేణిగుంట రోడ్డులోని ఆస్టర్ నారాయణద్రి హాస్పిటల్ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమానికి డాక్టర్ సునంద కుమార్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎముకుల డాక్టరని సంప్రదించే వారిలో 30శాతం మంది మోకాళ్ళ నొప్పులతో బాధపడే వారే వస్తున్నారు. ఎక్కువమంది 60కిపై బడిన వయస్సు వారే వస్తున్నప్పటికి, తక్కువ వయస్సు వారు కూడా ఎక్కువగానే వస్తున్నారు. మోకాళ్ళు నొప్పి వచ్చిన వారందరికి ఆపరేషన్ అక్కర లేదని, ఎవరైతే నెప్పిమూలంగా నిద్ర పోలేకపోతారో, ఎవరైతే ప్రతిరోజు నొప్పి మాత్రలు వాడాల్సిన పరిస్థితి ఉంటుందో వాళ్ళకు మాత్రమే ఆపరేషన్ అవసరమని, మిగిలిన వాళ్ళు డాక్టరు సలహా మేరకు జాగ్రత్తలు పాటిస్తూ వ్యాయామం చేయటం ద్వారా నొప్పి నుంచి ఉపసమనం పొందవచ్చని చెప్పారు. మోకాలి కీళ్ల మార్పిడి ఆపరేషన్‌కు తరువాత మెరుగైన జీవన ప్రమాణాలకు అవకాశానికి నిదర్శనంగా క్రీడాసమ్మేళనం జరిగింది. ఇటువంటి సమ్మేళలను గతంలో కూడ నిర్వహించామని గత మూడు సంవత్సరాలగా కోవిడ్ వలన నిర్వహించలేకపోయామన్నారు. ఇక నుంచి ప్రతి సంవత్సరం నిర్వహిస్తామని చెప్పారు. ఈ క్రీడా సమ్మేళనం వలన ప్రజల్లో మోకాలి కీళ్ళ మార్పిడి ఆపరేషన్ మీద

ఉన్నటువంటి అపోహలు, అనుమానాలు తొలిగిపోతాయని తెలియజేశారు. ఈ క్రీడా సమ్మేళనంలో పాల్గొంటం ద్వార మోకాళ్ళు మార్పిడి చేసుకున్నవారు ఇంకా మెరుగైనటువంటి జీవన ప్రమాణాలను పెంచుకుంటారు. ఆపరేషన్‌కు తరువాత క్రమం తప్పకుండా వ్యాయామం చేయటం, ఎముకలు పల్చబడకుండా జాగ్రత్తలు తీసుకోవటం వంటి వాటి గురించి అవగాహన కల్పించారు. ఆపరషన్‌కు తరువాత పరికరం జీవిత కాలం కూడా క్రమం తప్పకుండా వ్యాయామము చేసే వారికి ఎక్కువగా ఉంటుందని వివరించారు. కొంతమంది రోగులు శస్త్రచికిత్సకు ముందు వారి జీవితం, వారు ఎదుర్కొన్న సవాళ్ల ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్‌లో మోకాలి మార్పిడి ప్రక్రియను చేయించుకున్నా తర్వత వారి జీవన నాణ్యతలో గణనీయమైన మెరుగుదల గురించి మాట్లాడారు. జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జరీల గురించి ఆలోచించే వారికి ఈ కథనాలు ఆశ, ప్రేరణ కలిగించాయి. ఈకార్యక్రమం విజయవంతం కావడం పట్ల ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీధర్ ముని సంతప్తిని వ్యక్తం చేశారు. ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్ ఎల్లప్పుడూ ఆరోగ్యకరమైన జీవనాన్ని ప్రోత్సహించడానికి, శస్త్రచికిత్స అనంతర దశలో కూడ పేషెంట్లుకు సహాయం చేయడానికి కట్టుబడి ఉంటుందని, వారు సంతప్తికరమైన జీవితాన్ని గడుపుతున్నారని తెలియజేశారు. వైద్యులు, వైద్య సిబ్బంది, రోగులు పాల్గొన్నారు.

చిత్రలేఖనంలో పీఈఎస్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: పీఈఎస్ పబ్లిక్ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఆదివారం రోజు వేలూరులో జరిగిన ఆస్ట్రో ఆర్ట్ 2023 కాంపిటీషన్లో మరోసారి వారి అమోఘమైన ప్రతిభను కనపరిచారు. మూడవ కేటగిరీలో యశస్విని మొదటిస్థానాన్ని సాధించగా, జగన్ రెండవ స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. రెండవ కేటగిరీలో మను శ్రీ మొదటి స్థానాన్ని పొందగా, అఖిల్ రెండవస్థానాన్ని సాధించాడు. మొదటి కేటగిరీలో హేతిక మొదటి స్థానాన్ని సాధించగా, కత్తి రెండవ స్థానాన్ని కైవసం చేసుకుంది. ఈసందర్భంగా పిఈఎస్ పబ్లిక్ పాఠశాల ప్రిన్సిపాల్ వైవి.కష్ణబాబు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాలలోనూ అభివద్ధిని సాధించాలని, మంచి విలువలను పెంపొందించుకుంటూ సజనాత్మకతతో వ్యవహరిస్తే గొప్ప విజయాలు మన సొంతమవుతాయని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ, విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

108 కాంట్రాక్టు ఉద్యోగుల

నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి- తిరుపతి టౌన్

108 అత్యవసర అంబులెన్స్ సర్వీస్ కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ చేయాలని కోరుతూ ఆదివారం తిరుపతి యశోదనగర్‌లోని వేమన విజ్ఞానకేంద్రంలో జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలో వచ్చిన వెంటనే 108 ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇచ్చారు. కరోనా లాంటి విపత్తు పరిస్థితిలో వారి ప్రాణాలను సైతం పక్కనపెట్టి, ప్రజల ప్రాణాలు కాపాడిన 108 ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేయాలని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నికోవడం జరిగింది. జిల్లా నూతన కార్యవర్గం అధ్యక్షులుగా కె.మహేష్, ప్రధాన కార్యదర్శిగా ఆర్.మునిరాజ, కోశాధికారిగా కేశవులు, వర్కింగ్ ప్రెసిండెంట్ కె.సునీల్, ఉపాధ్యక్షులు వి. శ్యామ్, సంయుక్త కార్యదర్శిగా ఎం.పెంచలయ్యలను ఎనుకున్నారు. అలాగే ఏడుగురు కార్యవర్గ సభ్యులను, యూనియన్ గౌరవ అధ్యక్షుడుగా టి.రామక్రిష్ణను ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో ఆ యూనియన్ రాష్ట్ర అద్యక్షులు బి.కిరణ్ కుమార్, సిఐటియు జిల్లా అధ్యక్షుడు, జి.బాలసుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

ఘనంగా తిరుపతి ఛాంబర్ ఆఫ్ కామర్స్ కమిటీ ప్రమాణ స్వీకారం

నగర ప్రతిష్ట పరిరక్షణలో భాగస్వాములు కావాలి: ఎమ్మెల్యే

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: తిరుపతి ఛాంబర్ ఆఫ్ కామర్స్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం ఆదివారం ఓప్రైవేటు కల్యాణ మండపంలో మాజీ తిరుపతి ఛాంబర్ ఆఫ్ అధ్యక్షులు మంజునాథ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి హాజరై నూతన కమిటీచే ప్రమాణస్వీకారం చేయించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక సాంస్కతిక నగరంగా తిరుపతి అత్యంత ప్రాశస్తి కలిగి ఉందన్నారు. 1140 ఫిబ్రవరి 23న రామానుజాచార్యుల స్వహస్తాలతో శ్రీగోవింద రాజస్వామిని ప్రతిష్టంచారన్నారు. అప్పుడు ఆ ఆలయ చుట్టుప్రక్కల ఉన్న ఊరే తిరుపతిగా ఏర్పాటైన సమయంలో కేవలం 6,500మంది జనాభా మాత్రమే ఉండేవారని తెలిపారు. కాలక్రమేణా తిరుపతి నగరం మరింత విస్తరించి గొప్ప ఆధ్యాత్మిక సాంస్కతిక నగరంగా ఏర్పడిందన్నారు. అంతటి గొప్ప చరిత్ర కలిగిన ఆధ్యాత్మిక తిరుపతి నగర సంస్కతిని పరిరక్షణలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు కేవలం వ్యాపారాలే కాకుండా సామాజిక సేవలతో సమాజ హితం కోసం అందిస్తున్న సేవలు అభినందనీయమైనవని కొనియాడారు. కోవిడ్ సమయంలో సైతం తమ పిలుపు అందుకుని వీరు తామున్నామంటూ ముందుకొచ్చి సేవలు అందించారని తెలిపారు. తిరుపతి చాంబర్ అఫ్ కామర్స్ అధ్యక్షుడుగా మోహన్ కుమార్ రాజు, కార్యదర్శిగా కె. వాసుదేవ్, కోశాధికారిగా ఎస్.అయ్యప్ప, గురప్పశెట్టిలతో పాటు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. చాంబర్ ఆఫ్ కామర్స్ పూర్వపు కార్యదర్శి సి.మదుసూధనరావు వార్షిక నివేదికన అందించారు. పలువురు రాజకీయ నేతలు, ప్రజా సంఘాల నేతలు చాంబర్ ఆఫ్ కామర్స్ నూతన కమిటీని ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి. వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిభిరంలో చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు స్వచ్ఛందంగా రక్తదానం చేసి తమ సేవాతత్పరతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, వందవాసి నాగరాజు, చంద్రారెడ్డి, ఏపీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు భాస్కరరావు, ప్రతినిధులు ముత్తికెట్టి రవి, మధు, శ్యామ్, చలమయ్య, జేవీ. క్రిష్ణయ్య, మోహన్, తిరుపతి జిల్లా చాంబర్ కామర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి